తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

బుధవారం, జూన్ 25, 2025 | సంపుటి-1 సంచిక-195 పేజీలు-13

The Largest Readers Local Digital Daily




# గోడల గుట్టు విప్పేదెవరో?

## కాంపౌండ్ వాల్ విషయంలో అధికారులంతా గప్..చుప్

- ఎవ్వరికీ సంబంధం లేనట్లు చేతులెత్తేసిన అధికారులు
- ఆ.. నిర్మాణ సంస్థకు కొమ్ము కాస్తున్న రెవెన్యూ యంత్రాంగం
- గోడలపై చర్యలెందుకు తీసు కోరని ప్రశ్నిస్తున్న గ్రామస్తులు




3

ఉన్నతాధికారుల ఉదాసీనత రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు వరంగా మారింది.. అధికారుల అండదం డలతో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి.. అక్రమార్కులకు వత్తాసు పలుకుతూ.. అక్రమ నిర్మాణాలను వదిలేస్తూ జేబులు నింపేసు కుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో అడ్డుకునే వారు లేకపోవడంతో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగులా వెలు స్తున్నాయి.. సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధి లోని ఈదుల నాగుల పల్లిలో భారీ ప్రహారీగోడ నిర్మాణం జరు గుతున్నా... సిరి పత్రికలో పతాక శీర్షికన కథనం ప్రచురితమై నా అధికారులు ఏమీ తెలియనట్లు వ్యవహరిం చడం వారి ఉదాసీనతకు నిదర్శనంగా నిలుస్తోంది... అధికారుల మౌనం వెనుక అసలు రహస్యం ఏమిటో తెలియాల్సి ఉంది.. భారీ గోడ నిర్మాణం వెనుక ఓ బడా నిర్మాణ సంస్థ హస్తం ఉందని బహిరం గంగా ఆరోపణలు వినిపిస్తున్నా అధికారులు మాత్రం దున్నపోతు మీద వర్షం పడినట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి...

(రామచంద్రాపురం-సిరిన్యూస్)





# మమ్మల్ని ఏం చేయలేరు!?

## ఎక్సైజ్ అధికారులకు మద్యం మాఫియా అల్టిమేటం

- అయినా చలించని అధికారగణం
- రాత్రి పది దాటితే.. అంతా అక్రమ దందా
- వ్యాపారులకు ముందే సమాచారం చేరవేత
- తూతూ మంత్రంగా దాడులు..కేసులు
- రూ.కోట్లలో అక్రమ ధనార్జన
- సిండికేట్ రూపంలో అధిక ధరలకు విక్రయం
- బెల్టు దుకాణాలతో యువత చిత్తు

5

మద్యం అమ్మకాలు మూడు పుల్లులు.. ఆరు బీరులు అన్నట్లుగా విచ్చలవిడిగా సాగిపోతుంది. హోటళ్లు..కిరాణ దుకాణాల్లో ఎనీ టైం మందు ఎక్కడపడితే అక్కడ లభిస్తుంది. ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టీప ట్టనట్లు వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది. ఇదేమిటని అక్రమ వ్యాపారులను ప్రశ్నిస్తే ఎక్సైజ్ అధికారులు మా చెప్పుచేతల్లో ఉన్నారు.. వారికి ముట్టాల్సినవి ముడుతున్నాయి.. మాకేం భయం లేదంటూ బహిరంగంగానే సిండికేట్ వ్యాపారులు, బెల్టు దుకాణదారులు ప్రకటిస్తున్నారు. అధిక ధరలకు మద్యం అమ్ముతున్నా..సిండికేట్‌గా మారి మద్యం ప్రియుల జేబులు గుల్ల చేస్తూ కోట్ల రూపాయలు వెనకేసుకుంటున్నా అవేమీ పట్టనట్లు ఎక్సైజ్ అధికారులు ప్రవర్తించడం పట్ల ప్రజలు చీదరించుకుంటున్నారు.

(సంగారెడ్డి ప్రతినిధి-సిరిన్యూస్)

## రైతు భరోసా సంబురాలు

- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం
- వీసీ ద్వారా రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖి
- పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు

లోపలి పేజీల్లో

## తీవ్ర ఆరోపణల మధ్య వీవోఏ ఆత్మహత్య

- అధికారుల, బ్యాంకు సిబ్బందిపై సూసైడ్ నోట్
- పొడ్చన్‌పల్లిలో విషాదం!
- ఆత్మహత్యకు ముందు రాసిన లేఖలో పలువురి పేర్లు వెల్లడి

4

# సర్కార్ బడికి ఫుల్ క్రేజ్




## 12 రోజుల్లోనే 10,696 మంది చేరిక


- సర్కార్ బడుల వైపు విద్యార్థులు అడుగులు
- ప్రభుత్వ పాఠశాలలో ఊపందుకున్న చేరికలు
- మెదక్ జిల్లాలో బడిబాట విజయవంతం
- ప్రభుత్వ పాఠశాలల్లో భారీగా ప్రవేశాలు!



మెదక్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు ఊపందు కున్నాయి. ప్రైవేట్ పాఠశాలలను వీడి ప్రభుత్వ బడుల వైపు విద్యార్థులు అడుగులు వేస్తున్నారు. పాఠశాలలు ప్రారంభమైన కేవలం 12 రోజుల్లోనే జిల్లావ్యాప్తంగా 10,696 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు.

- పాపన్నపేట, (సిరి న్యూస్)

6



## చనిపోయిన వ్యక్తికి మళ్లీ పోస్టింగ్!

- అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట
- నేటికీ హద్దునురా ఇరిగేషన్ రికార్డులో పేరు
- రెండేళ్ళుగా అధికారుల చుట్టూ ప్రదక్షిణలు
- ప్రజావాణిలో బయటపడ్డ ఉదంతం

4

# ఎస్సీ,ఎస్టీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- గ్రామాలలో సివిల్ రైట్స్ డే నిర్వహించాలి
- ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య




**సిద్దిపేట జిల్లా, జూన్ 24 (సిరి న్యూస్)** ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని,గ్రామాలలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను నిర్వహించి ఎస్సి, ఎస్టీల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి కొరకు రూపొందించిన చట్టాలు,సంక్షేమ పథకాలు గురించి సంపూర్ణ అవగాహనను అధికారులు కల్పించాలని రాష్ట్ర ఎస్సి, ఎస్టి కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఎస్సి, ఎస్టీ ల్యాండ్, అట్రాసిటీస్ కేసులపై కమిషన్ సభ్యులు,అధికారులు,ఎస్సి, ఎస్టీ సంఘాల సభ్యులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు మొదటగా జిల్లాలో నమోదైన కేసులకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు అవసరమైన కేసుల వివరాల నివేధికను అందించాలని పోలీస్ అధికారులను కోరారు. జూలై నెలాఖరులోగా పెండింగ్ లో ఎస్సి,ఎస్టీలకు సంబంధించిన కేసులను పరిష్కరించాలని, ప్రతినెల చివరి వారంలో సివిల్ రైట్స్ డేను,ప్రతి మూడు నెలలకు ఒకసారి డివిఎంసి సమావేశాన్ని నిర్వహించి ఎస్సి,ఎస్టీ ల సమస్యలను పరిష్కరించడంతో పాటు, విదేశివద్య,రాజీవ్ యువశక్తి వంటి పథకాల గురించి తెలియజేయండంతో పాటు చట్టాలు,సంక్షేమ పథకాలను గురించి వివరిస్తూ ఎస్సి, ఎస్టీలను చైతన్య పరచాలన్నారు. సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను గ్రామంలోని చావడి,గ్రామపంచాయితి లేదా ప్రధాన కేంద్రంలో అన్ని కులాలను బాగస్వాములను చేసి,శాఖపరమైన అధికారులు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. జిల్లాలో కొత్త డివిఎంసి కొత్త సభ్యుల ఎన్నికను గురించి జిల్లా ఇంచార్జి మంత్రి వర్యుల గడ్డం వివేక్ దృష్టికి తీసుకువెళ్లి,అతి త్వరలో సభ్యుల ఎన్నికకు సంబంధించి జిల్లా కలెక్టర్ ద్వారా ఆదేశాలు జారీ చేయించడం జరుగుతుందని హామిఇచ్చారు. నెలలో ఒకసారి నిర్వహించే సివిల్ రైట్స్ డే కార్యక్రమానికి క్రిందిస్థాయి సిబ్బంది కాకుండా నేరుగా తహసీల్దార్,ఎస్ఐ లు,సంబంధిత శాఖల అధికారులు తప్పక హాజరుకావాలని,ఈ దిశగా అధికారులకు కలెక్టర్,సిపీ లు తగు ఆదేశాలను జారీ చేయాలని ఆదేశించారు. హరిజన అనే పదాన్ని నిషేదించినందున హరిజనవాడ లకు బదులుగా దళితవాడలుగా మార్చేందుకు ప్రభుత్వం సృష్టికి తీసుకెళ్తానన్నారు. కార్యక్రమానికి హాజరైన పలువురు పలు కేసులు, సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, సిపి అనురాద, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, రాంబాబు నాయక్, లీలాదేవి, జిల్లా శంకర్, రెణికుంట్ల ప్రవీణ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అగ్రవాల్, రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డీవోలు, డీఎస్పీ లు, ఆయాశాఖల అధికారులు ఎస్సి, ఎస్టి సంఘాల ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.



## అసంపూర్తిగా ఇందిరమ్మ మోడల్ నిర్మాణం

### హౌసింగ్ అధికారుల నిర్లక్ష్యమా..!!

**టేక్మాల్, జూన్ 24 (సిరి న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇల్లు లేని పేదల ప్రజలకు ఇల్లు ఇవ్వాలని లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు నత్తనడకన సాగుతోంది. టేక్మాల్ మండల కేంద్రంలో మోడల్ ఇల్లు నమూనా నిర్మించి. గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ఆదర్శంగా నిలవాలనే ప్రభుత్వ ఆశయం నీరుగారిపోతోంది. అందుకు నిధుల కొరతా. లేదంటే హౌసింగ్ శాఖ అధికారుల నిర్లక్ష్యమా.. అనేది ప్రజల్లో అనుమానంగా మిగిలిపోయింది. టేక్మాల్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇల్లు అసంపూర్ణంగానే పనులు నిలిచిపోయాయి. స్లాబు, గోడల వరకూ పూర్తయినప్పటికీ స్లాబు పూర్తి చేయకపోవడంతో ఆ ఇందిరమ్మ ఇల్లు కాస్త వీధి శునకాలకు ఆశ్రయంగా మారింది. వివిధ పనుల నిమిత్తం తహసిల్దార్ ఎంపీడీవో, వ్యవసాయ, వెలుగు సమైక్య, ఉపాధి హామీ, కార్యాలయలకు వచ్చే వాళ్లు ప్రభుత్వ శాఖలు పని చేసే ఉద్యోగులు సైతం ఈ ఇంటి ఆవరణ వెనక మూత్రశాలగా ఉపయోగించుకోవడంతో పరిసరాలంతా దుర్వాసన వెదజల్లుతున్నాయి. ఈ విషయంపై పలు సంఘాల నాయకులు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలని అవగాహన కల్పిస్తున్న హౌసింగ్ శాఖ అధికారులు మోడల్ ఇల్లును ఇలా నిర్లక్ష్యం చేయడాన్ని పలువురు విమర్శిస్తున్నారు. కనీసం ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించాలని.. ఆ ఇందిరమ్మ ఇల్లును పూర్తి ప్రభుత్వ లక్ష్యానికి అనుకూలంగా పనిచేయాల్సిన బాధ్యత సంబంధిత శాఖ అధికారులపై ఉందని పలు సంఘాల నాయకులు ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

# రైతు భరోసా సంబురాలు

- రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి
- రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి
- ఆవుల రాజిరెడ్డి





**నర్సాపూర్, జూన్ 24 (సిరి న్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 2025 సంవత్సరం వానాకాలం పంటసాగు పెట్టుబడి కింద ఏకరాకు 12000 వేల రూపాయలు సాయం అందించిన సందర్భంగా రైతు నేస్తం కార్యక్రమం లో రైతు భరోసా సంబరాల భాగంగా నర్సాపూర్ రైతు వేదికలో దృశ్య శ్రవణంలో(వీడియో కాన్ఫరెన్స్) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి చర్చ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి రాజిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 9 రోజుల్లోనే 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు జమ చేసి రికార్డు సృష్టించారు రాష్ట్రవ్యాప్తంగా 70 లక్షల మంది రైతులకు నేరుగా నిధులు జమ చేసి, నిజమైన రైతు బాంధవుడిగా రేవంత్ రెడ్డి నిలిచారని అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిది లక్షల కోట్ల అప్పు చేసిందని అప్పులను, కాంట్రాక్టర్లకు బిల్లులను , ఉద్యోగుల జీతాలు ఒకటో తేదీన చెల్లిస్తున్నారు ఈ 18 నెలలో చరిత్రలో ఏ రాష్ట్రంలో ఖర్చు పెట్టలేని లక్ష కోట్లు డబ్బులను రైతులకు ఖర్చు పెట్టిందని 10 సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష కోట్లు ఖర్చు పెట్టలేదని అదే రేవంత్ రెడ్డి సర్కార్ 18 నెలలలో లక్ష కోట్లు రూపాయలను రైతుల కోసం ఖర్చు చేసిందని అన్నారు అప్పుడు రైతులకు సబ్సిడీ కింద పనిముట్లు లను బందు చేసింది రైతుబంధు మాత్రమే ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం మీరు చేసే కడుతూ రెండు లక్షల రుణమాఫీని చేశామని తొమ్మిది రోజులలో 9 వేల కోట్ల రైతు భరోసాను అందించామని సన్న వడ్లకు బోనస్ రైతు బీమా ఇస్తున్నాము ఇంత కష్టకాలంలో కూడా రైతుల పట్ల చిత్తశుద్ధితో రైతులకు అండగా ఉంటున్నాం ఇంకా మూడున్నర సంవత్సరాలు సమయంలో మీ అప్పులను కడుతూ ప్రజల మనసులను గెలుచుకోవడానికి సిద్ధంగా ఉన్నాం కాచికో అని బీ ఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు మీరు ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు నమ్మరని చిత్తశుద్ధితో కాంగ్రెస్ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుందని ఉన్నారు అనంతరం రేవంత్ రెడ్డి ఫోటోకు పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో సోమన్న గారి రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు..



## కాంగ్రెస్ అంటే రైతుకు భరోసా

**సిద్దిపేట జిల్లా, జూన్ 24 (సిరి న్యూస్)** కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుకు భరోసా అని,రైతుభరోసా కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రైతుల అకౌంట్లలో రూ. తొమ్మిది వేల కోట్లను జమచేసిన శుభసందర్భంగా, హైదరాబాద్ రాష్ట్ర సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన రైతు విజయోత్సవ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాట్లాడారు. మంగళవారం రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా దుద్దెడ రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ కె. హైమావతి, కుకునూరు పల్లి నుంచి అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్ హాజరయ్యారు. సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రైతు విజయోత్సవ సభ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,శాసన మండలి చైర్ పర్సన్ గుత్త సుఖేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, సీఎస్ కె. రామ కృష్ణా రావు లతో కలిసి పాల్గొన్నారు.





ఉన్నతాధికారుల ఉదాసీనత రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు వరంగా మారింది.. అధికారుల అండదండలతో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి.. అక్రమార్కులకు వత్తాసు పలుకుతూ.. అక్రమ నిర్మాణాలను వదిలేస్తూ జేబులు నింపేసుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో అడ్డుకునేవారు లేకపోవడంతో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగులా వెలుస్తున్నాయి.. సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదుల నాగుల పల్లిలో భారీ ప్రహరీగోడ నిర్మాణం జరుగుతున్నా...సిరి పత్రికలో పతాక శీర్షికన కథనం ప్రచురితమైనా అధికారులు ఏమీ తెలియనట్లు వ్యవహరించడం వారి ఉదాసీనతకు నిదర్శనంగా నిలుస్తోంది... అధికారుల మౌనం వెనుక అసలు రహస్యం ఏమిటో తెలియాల్సి ఉంది.. భారీ గోడ నిర్మాణం వెనుక ఓ బడా నిర్మాణ సంస్థ హస్తం ఉందని బహిరంగంగా ఆరోపణలు వినిపిస్తున్నా అధికారులు మాత్రం దున్నపోతు మీద వర్షం పడినట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి...







# గోడల గుట్టు విప్పేదెవరో?

- కాంపౌండ్ వాల్ విషయంలో అధికారులంతా గప్..చుప్
- ఎవ్వరికీ సంబంధం లేనట్లు చేతులెత్తేసిన అధికారులు
- ఆ.. నిర్మాణ సంస్థకు కొమ్ము కాస్తున్న రెవెన్యూ యంత్రాంగం
- గోడలపై చర్యలెందుకు తీసు కోరని ప్రశ్నిస్తున్న గ్రామస్తులు

(రామచంద్రాపురం -సిరిన్యూస్) పలుకుబడి ఉంటే చాలు.. ప్రభుత్వ భూములను అప్పనంగా ఆక్రమించ వచ్చనే మాట మరోసారి అధికారుల తీరుతో స్పష్టమవుతోంది... అధారాలతో సహా ఓ అక్రమాన్ని సిరి దినపత్రిక వెలుగులోకి తీసుకొచ్చి అధికారుల ముందు పెట్టినా తమకేమీ పట్టనట్లు ప్రవర్తించడం చూసి ఆశ్చర్యపోవాల్సిన పరిస్తితి ఏర్పడుతోంది. సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదులనాగులపల్లిలో ఓ భారీ ప్రహరీ గోడ విషయం అధికారుల ఉదాసీనతకు ఉదహారణగా నిలుస్తోంది. రేడియల్ రోడ్డు 7 కు ఆనుకొని నిర్మిస్తున్న భారీ కాంపౌండ్ వాల్స్ అటు రెవెన్యూ ఇటు మున్సిపల్ అధికారులకు ఇంకా కనిపిచకపోవడాన్ని చూసి గ్రామస్తులు ముక్కున వేలు వేసుకుంటున్నారు. నాగులపల్లిలోని నిర్మాణాల విషయమై సిరి దినపత్రిక అంతుచిక్కని అడ్డు గోడల పేరుతో మంగళవారం కథనాన్ని ప్రచురించిన విషయం విదితమే. కాగా ఈ అంతుచిక్కని గోడల విషయం తమకేమీ తెలియదన్నట్లు అధికారులు వ్యవహరించడం చూస్తే ఏ మేరకు ప్రలోభాలకు లోబడి పనిచేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. 6 నెలలుగా నాగులపల్లిలో భారీ ప్రహరీ గోడలు నిర్మితమవుతున్నా రెవెన్యూ అధికారులు అటు వైపు చూడకపోవడం, కనీసం వాటిని ఆపే ప్రయత్నం చేయకపోవడం వుణక మతలబు ఎంటనే ప్రశ్న ప్రతి ఒక్కరిలో మెదలుతోంది.

## ఆ.. నిర్మాణ సంస్థకు కొమ్ము కాస్తున్న అధికారులు...

నాగులపల్లిలో నిర్మిస్తున్న గోడలు ఓ భారీ నిర్మాణ సంస్థకు చెందినవిగా గ్రామస్తులు చెబుతున్నారు. ఈ విషయంలో చాలా సార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు సైతం చేశారు. అయినా చర్యలు తీసుకోవడానికి అధికారులు ఏ ఒక్క రోజు ముందుకు రాలేదు. పలుకుబడి కలిగిన సంస్థ కావడంతో అక్కడ ఎలాంటి అక్రమాలకు పాల్పడిపనా అధికారులు పట్టించుకోవడం లేదని, సదరు సంస్థకు కొమ్ము కాస్తూ జేబులు నింపుకునే పనులు చేస్తున్నారని స్థానికులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. తహసీల్దార్‌కు, జిల్లా అధికారులకు ఫిర్యాదులు చేసినా, వార్తా పత్రికల్లో కథనాలు వచ్చినా అధికారులు గప్ ఛుప్‌గా ఉండటంపై విమర్శలు వెలువడుతున్నాయి. ప్రభుత్వ స్థలంలో భారీ గోడల విషయం ఇన్ని రోజులుగా అగ్గి రాస్తున్నా రెవెన్యూ, మున్సిపల్, ఆర్అండ్‌బీ, రైల్వే శాఖలు తమకు సంబంధం లేదంటే తమకు సంబంధం లేదని పక్కకు తప్పుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. గోడ నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిగి చర్యలు తీసుకోవాలని నాగులపల్లి గ్రామస్తులు గట్టిగానే డిమాండ్ చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.













# దరఖాస్తుల పరిష్కారానికి కృషి చేయాలి

- రాష్ట్ర ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు


**సిద్దిపేట జిల్లా, జూన్ 24 (సిరి న్యూస్)** ఆగస్టు పదిహేను నాటికి భూ భారతి రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి సి.ఎస్ కే.రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్ లైన్ నుంచి అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కోండా సురేఖ హాజరయ్యారు. వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్లు, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ చర్చించి పలు సూచనలు చేశారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు మాట్లాడుతూ పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు.


ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజి చార్జీలను ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్దిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, ప్రస్తుతం ఎంత మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందన్నారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని,మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లకు సూచించారు. ప్రతి జిల్లా ప్రత్యేక మైన ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని,నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కోఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు.

ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై రివ్యూ పెట్టాలని అన్నారు. జూలై వరకు అవసరమైన స్టాక్ ప్రస్తుతం అందుబాటులో ఉందని, సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ ప్రోక్యూర్ చేస్తున్నామన్నారు. అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించాలన్నారు. జిల్లాలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నాలని కోరారు. జిల్లాలకు కేటాయించిన వన మహోత్సవం లక్ష్యాలను కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ భూ భారతి సదస్సులలో వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ అప్లోడ్ చేశామని, పరిష్కారం సైతం వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. సీజనల్ వ్యాధుల గూర్చి ముందస్తు అధికారులకు దిశానిర్దేశం చేశామని తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం నుండి జిల్లా కలెక్టర్ గరీమ అగ్రవాల్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డీఎం అండ్ ఎచ్ ఓ పల్వన్ కుమార్, పి డి హౌసింగ్ దామోదర్ రావు, డిఏఓ రాధిక, డి ఎచ్ ఓ సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# చనిపోయిన వ్యక్తికి మళ్లీ పోస్టింగ్!

- అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట
- నేటికీ హద్దునురా ఇరిగేషన్ రికార్డులో పేరు
- రెండేళ్ళుగా అధికారుల చుట్టూ ప్రదక్షిణలు
- ప్రజావాణిలో బయటపడ్డ ఉదంతం





**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 24 (సిరి న్యూస్):** విధి నిర్వహణలో ఉండగా ఉద్యోగి మరణిస్తే..ఆ కుటుంబంలోని వ్యక్తికి ఉద్యోగం ఇవ్వడం జరుగుతుంది.. అనుకున్నట్టుగానే ఉద్యోగ ఉత్తర్వులు జారీ చేశారు..కానీ విచిత్రమేమిటంటే వారసునికి ఇవ్వాల్సిన పోస్టింగ్ ఆర్డర్‌ను చనిపోయిన వ్యక్తి పేరు మీద ఇచ్చారు...అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇప్పటికీ రికార్డుల్లో అతని పేరే ఉంది..మృతుని కుమారుడు తనపేరు మీద ఉద్యోగం ఇవ్వాలని రెండేళ్ళు గా అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకున్న పాపాన పోవడం లేదు.. అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా నిలిచిన ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.. వివరాలు ఇలావున్నాయి.. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం గిర్మాపూర్ గ్రామానికి చెందిన మన్నె రాములు వీఆర్ఏ వృత్తిలో ఉండి 17 జూన్ 2023 న మరణించాడు. మరణించిన విషయము అతని మరణ ధ్రువపత్రాలు ఉన్నతాధికారులకు సమర్పించినప్పటికీ చీఫ్ ఇంజనీర్ సంగారెడ్డి శాఖ 10 ఆగస్టు 2023న జహీరాబాద్ ఇరిగేషన్ డివిజన్‌లోని హద్దునూర్ సబ్ డివిజన్లో లస్కర్ గా ఉద్యోగ నియామక ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. అప్పటికే తన తండ్రి మన్నె రాములు మరణించినందున అతని కుమారుడు మన్నే సత్యనారాయణకు లస్కర్ ఉద్యోగము ఇవ్వాలని ఉన్నతాధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. అధికారులందరి దగ్గరికి కాళ్లు అరిగేలా తిరిగినా కూడా ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందని సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. దీంతో అసలు విషయం బయటపడింది. అధికారుల నిర్లక్ష్యం వల్ల రెండేళ్ళుగా ఓ కుటుంబం అవస్థలు ఎదుర్కొంటున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమ కుటుంబానికి న్యాయం చేయాలని బాధితుడు సత్యనారాయణ కోరుతున్నారు.




# రైతు సంక్షేమమే లక్ష్యం

**పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అత్తు ఇమామ్**

**సిద్ధిపేట జిల్లా, జూన్ 24 (సిరి న్యూస్)** రైతు సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం తోటే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుఅత్తు ఇమామ్ తెలిపారు. పట్టణంలోని నర్సాపూర్ గ్రామ రైతులతో మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీనీ పెట్టుబడి కింద ఎకరానికి రూ.ఆరు వేలు రైతు భరోసాగా రైతుల ఖాతాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జమ చేశారని, రైతులకు ప్రజలకు మహిళలకు ఇచ్చిన మాటలు అన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఆలకుంట మహేందర్, అర్షద్ హుస్సేన్, గ్యాదరి మధు, గయాసుద్దీన్, నజ్జు, కావేరి పద్మా రెడ్డి, రాజ్ రెడ్డి, శ్రీకాంత్, ఫయాజ్, సలీం, పవన్ తదిరులు పాల్గొన్నారు.

# తీవ్ర ఆరోపణల మధ్య వీవోఏ ఆత్మహత్య

**పాపన్నపేట జూన్ 24 సిరి న్యూస్** పొడ్చన్‌పల్లి, మంగళవారం సాయంత్రం: మండలం పరిధిలోని పొడ్చన్‌పల్లిలో మంగళవారం సాయంత్రం ఓ హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. గ్రామ స్వయం సహాయక సంఘం (ఎస్ హెచ్ జి ), వీవోఏ విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న 48 ఏళ్ల అక్కల పద్మ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆమె ఆత్మహత్యకు ముందు రాసిన సూసైడ్ నోట్‌లో తీవ్ర ఆరోపణలు చేసినట్లు పోలీసులు తెలిపారు. పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ వెల్లడించిన వివరాల ప్రకారం, గత కొన్నేళ్లుగా పొడ్చన్‌పల్లి స్వయం సహాయక సంఘంలో వీవోఏగా పద్మ పనిచేస్తోంది. మంగళవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆమె ఉరి వేసుకుని తన ప్రాణాలను తీసుకుంది. అయితే, పద్మ మరణానికి ముందు ఒక కాగితంపై కొందరి పేర్లను రాసింది. ఆ సూసైడ్ నోట్‌లో, స్వయం సహాయక సంఘాల రుణాల విషయంలో ఇద్దరు సంబంధిత శాఖ అధికారులు, ఇద్దరు బ్యాంకు అధికారులు, ఒక సీసీ కమ్యూనిటీ కోఆర్డినేటర్ మరియు మరో వీవోఏ తనను బెదిరించి డబ్బులు విత్‌డ్రా చేయించుకున్నారని ఆరోపించింది. వారంతా ఆర్థికంగా లబ్ధి పొంది, ఆ నేరాన్ని తనపై మోపడంతో తీవ్ర మనోవేదనకు గురై చనిపోతున్నట్లు ఆమె స్పష్టంగా పేర్కొంది. ఈ ఘటనపై పద్మ కుమారుడు నవీన్ రెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. తన తల్లి మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నవీన్ రెడ్డి పోలీసులను కోరాడు. సూసైడ్ నోట్ ఆధారంగా పోలీసులు తదుపరి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఆత్మహత్య వెనుక ఉన్న అసలు కారణాలను, సూసైడ్ నోట్‌లో పేర్కొన్న ఆరోపణల నిజానిజాలను తేల్చేందుకు పోలీసులు లోతుగా విచారణ చేపట్టనున్నారు.






# మమ్మల్ని ఏం చేయలేరు!?

## ఎక్సైజ్ అధికారులకు మద్యం మాఫియా అల్టిమేటం

- అయినా చలించని అధికారగణం
- రాత్రి పది దాటితే.. అంతా అక్రమ దందా
- వ్యాపారులకు ముందే సమాచారం చేరవేత
- తూతూ మంత్రంగా దాడులు..కేసులు
- రూ.కోట్లలో అక్రమ ధనార్జన
- సిండికేట్ రూపంలో అధిక ధరలకు విక్రయం
- బెల్టు దుకాణాలతో యువత చిత్తు

**మద్యం అమ్మకాలు మూడు పుల్లులు.. ఆరు బీరులు అన్నట్లుగా విచ్చలవిడిగా సాగిపోతుంది. తాగడానికి గుక్కెడు నీళ్లు దొరకని ప్రదేశాల్లో సైతం అన్ని వేళల్లోనూ మద్యం అందుబాటులో ఉంటుంది. హోటళ్లు..కిరాణ దుకాణాల్లో ఎనీ టైం మందు ఎక్కడపడితే అక్కడ లభిస్తుంది. మద్యం వ్యాపారంలో ఆరితేరిన వ్యాపారులు నిబంధనలకు పాతరేస్తూ దర్జాగా వ్యాపారాన్ని సాగిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది. ఇదేమిటని అక్రమ వ్యాపారులను ప్రశ్నిస్తే ఎక్సైజ్ అధికారులు మా చెప్పుచేతల్లో ఉన్నారు.. వారికి ముట్టాల్సినవి ముడుతున్నాయి.. మాకేం భయం లేదంటూ బహిరంగంగానే సిండికేట్ వ్యాపారులు, బెల్టు దుకాణదారులు ప్రకటిస్తున్నారు. పత్రికల్లో నాలుగు రోజులు వార్తలు వస్తాయి..అధికారులు రైడ్ చేసేముందు మాకు సమాచారం అందుతుందని.. మీరేం చేస్తారంటూ దర్జాగా తమ అక్రమ దందాను కొనసాగిస్తున్నారు.. ఇంతకీ అక్రమ వ్యాపారులకు అంత ధైర్యం వెనుక ఎక్సైజ్ అధికారుల అండదండలే కారణమని స్పష్టంగా తెలుస్తోంది. అధిక ధరలకు మద్యం అమ్ముతున్నా..సిండికేట్‌గా మారి మద్యం ప్రియుల జేబులు గుల్ల చేస్తూ కోట్ల రూపాయలు వెనకేసుకుంటున్నా అవేమీ పట్టనట్లు ఎక్సైజ్ అధికారులు ప్రవర్తించడం పట్ల ప్రజలు చీదరించుకుంటున్నారు.**

**(సంగారెడ్డి ప్రతినిధి-సిరిన్యూస్)** సంగారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు పలు మండలాల్లో విచ్చలవిడిగా మద్యం అక్రమ వ్యాపారం జోరందుకుంటుంది. పట్టించుకునే వారు లేక..అడిగే అధికారులు నిద్రావస్థలో ఉండడంతో అక్రమార్కులు ఆడిందే ఆటగా..పాడిందే పాటగా సాగుతోంది..సిరి దినపత్రికలో మద్యం అక్రమ వ్యాపారంపై వరుస కథనాలు వెలువడుతున్నా ఎక్సైజ్ అధికారులకు చీమకుట్టినట్లు కూడా కావడం లేదు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు ఉండడంతో మరింతగా ఈ వ్యాపారం పెరిగే పరిస్థితి నెలకుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకూ మాత్రమే మద్యం అమ్మకాలు జరగాలి. అయితే పలుచోట్ల రాత్రి 12 గంటలయినా లైసెన్స్ షాపులు తెరిచేవుంటున్నాయి. దీనికితోడు జిల్లా వ్యాప్తంగా ఆయా షాపులకు అనుసంధానంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపుల ద్వారా యథేచ్ఛగా 24 గంటలూ అమ్మకాలు సాగిస్తూ వ్యాపారులు జేబులు నింపుకుంటున్నారు. సమయం మించిపోయిన తర్వాత ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి ఎనీ టైం మందును అందుబాటులో ఉంచుతున్నారు. పర్మిట్ రూములు లేకపోయినా సిట్టింగ్‌లు పెట్టి విక్రయాలు జరుపుతున్నా సంబంధిత అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. విచ్చలవిడిగా వ్యాపారాలు జరుపుతున్నా పట్టించుకునే నాథుడే లేరని ప్రజలు విమర్శిస్తున్నారు.



### ముందు షాపు.. వెనుక అక్రమ దందా

లైసెన్స్ షాపులకు వెనుక భాగంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి షాపులు మూసిన తరువాత కూడా మద్యం విక్రయాలు జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ మామూళ్ల మత్తులో పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మద్యం వ్యాపారులు కొన్ని చోట్ల సిండికేట్‌గా మారి ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తూ నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం సాగిస్తున్నారు. అధికార పార్టీ నేతలు సిండ్ కేట్లకు నాయకత్వం వహిస్తున్నారనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఫలితమే మందు వ్యాపారానికి అడ్డు అదుపు లేకుండా పోతుందని పరిశీలకులు భావిస్తున్నారు. అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉండడంతో రూ. కోట్లలో వ్యాపారం జరుగుతుంది. దీంతో రూ. లక్షల్లో సొమ్ములు చేతులు మారుతుండడంతో అధికారులు పట్టన్నట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. అధిక ధరలకు అమ్మకాలు, వేళాపాల లేకుండా 24 గంటలూ విక్రయాలు జరుపుతున్న సిండికేట్ దారులు ప్రభుత్వం నిర్దేశించిన ఎంఆర్‌పి ధరలను మించి కొన్ని చోట్ల అమ్మకాలు జరుపుతున్నారు. నేరుగా షాపుల్లో కాకుండా బెల్ట్ ద్వారా అమ్మిస్తూ సొమ్ము చేసుకుంటున్న పరిస్థితి నెలకొంది. క్వార్టర్‌పై రూ.20 నుంచి 30 అదనంగా వసూలు చేస్తున్నారు. ఇలా జిల్లాలో పలు ప్రాంతాల్లో ఇష్టానుసారంగా వ్యాపారాలు సాగుతు న్నా పట్టించుకునే వారు కరువయ్యారు.

### బెల్ట్ షాపుల జోరు..

మద్యం బెల్ట్ షాపుల్లో జోరుగా విక్రయాలు జరుగుతున్నా సంబంధిత ఆబ్కారీ శాఖ అధికారులు పట్టనట్లే వదిలేస్తున్నారు. లైసెన్సులు కలిగిన షాపులకు అనుబంధంగా వందల సంఖ్యలో బెల్ట్ షాపులు జోరుగా నడుపుతున్నారు. సంగారెడ్డి పట్టణంలో, జిల్లాలో అధికంగా ఇవి ఉన్నట్లు అధికారులే చెబుతుండడం గమనార్హం. రాజకీయ నాయకుల అండదండలతో పలు చోట్ల ఇవి కొనసాగుతున్నాయి. దీంతో ఒత్తిళ్ల నడుమ వాటిని తొలగించేందుకు అధికారులు వెనుకంజ వేస్తున్నట్లు సమాచారం. మరోవైపు కొందరు ఎక్సైజ్ సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

### మాఫియా గీత దాటని అధికారులు

విచ్చలవిడిగా మద్యం అక్రమ మార్గంలో వ్యాపా రం సాగిస్తున్నా..యథేచ్ఛగా బెల్టు దుకాణాలు నడుపుతున్నా ఎక్సైజ్ అధికారులు మమ్మల్ని ఏం చేయలేరనే ధీమా వ్యక్తం చేస్తున్నారు. రాత్రి పది దాటిందంటే అక్రమ వ్యాపారం పురులు విప్పుతుంది.. అధిక ధరలకు మద్యం అమ్ముతూ మద్యం ప్రియుల జేబులు ఖాళీ చేస్తున్నారు. ఇలా బెల్టు దుకాణాలను సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మద్యం దుకాణదారులే ఏర్పాటు చేసి భారీ ఎత్తున ప్రభుత్వ సుంకాన్ని కొల్లగొడుతున్నారు. దీంతో పట్టణంలో చాలా మంది యువత రాత్రి పది తర్వాత మద్యాన్ని కొనుగోలు చేయడం, అక్కడే సిట్టింగ్ పెట్టడంతో పలు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నారు. ఒకవేళ ఎవరైనా ఫిర్యాదు చేస్తే నామ్‌కేవాస్తేగా దాడులు చేయడానికి సిద్ధమై ముందస్తు గా వ్యాపారులకు సమాచారం అందిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారుల ఒత్తడి తీవ్రమైతే తూతూ మంత్రంగా దాడులు చేసి ఒకటి రెండు కేసులు పెట్టి తామేదో స్ట్రిక్ట్ ఆఫీసర్లమం టూ చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలున్నా యి. ప్రభుత్వానికి ఆదాయం వెనుక అక్రమ దందా కొనసాగించే మాఫియా రూ.కోట్లలో దండుకుంటున్నారు. దీనికి తోడు నాన్ డ్యూటీ కలిగిన మద్యం అమ్మకాలు కూడా జోరుగా సాగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# సర్కార్ బడికి ఫుల్ క్రేజ్..



- సర్కార్ బడుల వైపు విద్యార్థులు అడుగులు
- ప్రభుత్వ పాఠశాలలో ఊపందుకున్న చేరికలు
- మెదక్ జిల్లాలో బడిబాట విజయవంతం
- ప్రభుత్వ పాఠశాలల్లో భారీగా ప్రవేశాలు!

**పాపన్నపేట జూన్ 24 (సిరి న్యూస్): మెదక్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు ఊపందుకున్నాయి. ప్రైవేట్ పాఠశాలలను వీడి ప్రభుత్వ బడుల వైపు విద్యార్థులు అడుగులు వేస్తున్నారు. పాఠశాలలు ప్రారంభమైన కేవలం 12 రోజుల్లోనే జిల్లావ్యాప్తంగా 10,696 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు.**

### ప్రైవేట్ స్కూల్స్ నుండి భారీగా చేరికలు

ఈ ఏడాది, 934 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ బడుల్లో చేరారు. ప్రభుత్వ పాఠశాలల్లో పెరుగుతున్న సౌకర్యాలు, మెరుగైన విద్యా బోధన, అర్హత కలిగిన ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజనం వంటి ప్రయోజనాలను ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడంతో ఈ మార్పు సాధ్యమైందని చెప్పవచ్చు.

## 12 రోజుల్లోనే 10,696 మంది చేరిక



బడిబాట విజయవంతం

వేసవి సెలవుల తర్వాత పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యే ముందే ప్రభుత్వం చేపట్టిన బడిబాట కార్యక్రమం విజయవంతమైంది. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం ద్వారా వారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చేసిన ప్రయత్నాలు మంచి ఫలితాలను ఇచ్చాయి. కొన్ని గ్రామాల్లో స్థానికుల డిమాండ్‌కు అనుగుణంగా ప్రాథమిక పాఠశాల స్థాయిలో ఆంగ్ల బోధనను ప్రారంభించడం కూడా విద్యార్థుల సంఖ్య పెరగడానికి దోహదపడింది. అలాగే కొంతమంది ఉపాధ్యాయులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం వల్ల మరింత బలం చేకూరిందని తెలుస్తుంది



### ప్రవేశాల వివరాలు

- ఈ విద్యా సంవత్సరంలో మొదటి 12 రోజుల్లో 10,696 మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారు.
- ఒకటవ తరగతిలో 5,487 మంది విద్యార్థులు ప్రవేశం పొందారు.
- రెండవ తరగతి నుండి పదవ తరగతి వరకు 4,275 మంది విద్యార్థులు అడ్మిషన్ తీసుకున్నారు.
- ప్రైవేట్ స్కూల్స్ నుండి ప్రభుత్వ బడుల్లో చేరినవారు 934 మంది కాగా, ప్రభుత్వ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలల్లో చేరినవారు 4,275 మంది ఉన్నారు.
- ప్రాథమిక పాఠశాలల్లో చదివిన విద్యార్థులు కూడా జిల్లా పరిషత్ హైస్కూల్స్‌లో చేరారు.
- ఆర్థిక ఇబ్బందులు, అలాగే ప్రభుత్వం చేపట్టిన బడిబాట కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు చేసిన ప్రచారంతో అనేకమంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షితులయ్యారు. ప్రవేశాలకు ఇంకా సమయం ఉన్నందున, ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్ తెలిపారు

# వ్యవసాయాన్ని పండగగా మార్చింది కాంగ్రెస్

- తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**ఆందోల్ జూన్ 24 (సిరి న్యూస్):** వ్యవసాయాన్ని పండుగగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. రాష్ట్రంలో తొమ్మిది రోజుల్లో 9000 కోట్లు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలలో జమ చేసిందన్నారు. జిల్లాలో 3,75,932 మంది రైతుల ఖాతాలలో రూ.425.17 కోట్లు జమ. 18 నెలల కాలంలో



రాష్ట్రంలో 80,000 కోట్ల రూపాయలు వ్యవసాయ అభివృద్ధికి కేటాయింపు. రాష్ట్రంలో వ్యవసాయాన్ని పండుగగా మార్చింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వమేనని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం ఆందోల్ వ్యవసాయ క్లస్టర్, సంగుపేట గ్రామంలో ని రైతు వేదికలో నిర్వహించిన రైతు పండుగ సంబరాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ రైతులను ,అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. వ్యవసాయం దండగ నుంచి పండుగగా మార్చింది ప్రజా ప్రభుత్వమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రంలో 9 రోజుల్లో 9000 కోట్ల రూపాయల రైతు భరోసా పథకంలో భాగంగా రైతుల ఖాతాల్లో ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సహాయాన్ని జమచేసి రైతులకు అండగా నిలిచిందన్నారు. సంగారెడ్డి జిల్లా లో 3,12879 మంది రైతుల ఖాతాలలో రూ.383.48 కోట్ల రూపాయలు ఎకరాకు 6000 చొప్పున పెట్టుబడి డబ్బులు రైతు భరోసా పథకం కింద జమ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం రైతు సుభిక్షంగా ఉండేలా కృషి చేస్తున్నది అన్నారు రైతు రాజుగా ఉండేలా వ్యవసాయాన్ని పండుగలా మార్చే విధంగా ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతు భరోసా పథకంతో పాటు సన్నధాన్యానికి క్వింటాలు కి రూ 500 బోనస్, రూ .2 లక్షల రుణమాఫీ లాంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్





రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. జిల్లాలో రైతు భరోసా 95 శాతం మంది రైతులకు అందజేసినట్లు త్వరలో మిగిలిన ఐదు శాతం మంది రైతులకు కూడా రైతు భరోసా అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో రైతు భరోసా పథకం కింద లబ్ధి పొందిన రైతులు రైతు భరోసా డబ్బులను వినియోగించుకొని ధాన్యమైన ఎరువులు విత్తనాలను ప్రభుత్వ గుర్తింపు పొందిన లైసెన్స్ డీలర్ల వద్ద కొనుగోలు చేసి బంగారు పంటలు పండించాలని ఈ సందర్భంగా జిల్లాలోని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఆర్డీవో పాండు, సంబంధిత శాఖల అధికారులు రైతులు ,రైతు సంఘ నాయకులు, కమిటీ డైరెక్టర్ చిట్యాల మధు, ఆత్మ కమిటీ డైరెక్టర్ తుడుము యాదయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ రొయ్యల శ్రీనివాస్, మార్క్ పేడ్ డైరెక్టర్ శేరి జగన్మోహన్ రెడ్డి , మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్ , మాజీ కౌన్సిలర్ తిరుమల హరికృష్ణ గౌడ్, మాజీ కౌన్సిలర్ పట్లోళ్ల రేఖ ప్రవీణ్ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ పాత్‌లను కబ్జానుండి విముక్తి చేయండి



- కాలనీవాసులు ఎంపీడీవోకు ఫిర్యాదు

కొడిపల్లి జూన్ 24 (సిరి న్యూస్): పాదాచారుల కోసం ఏర్పాటుచేసిన ఫుట్ పాత్ ను కబ్జాదారుల నుండి విముక్తి చేయాలని కోరుతూ కొడిపల్లి రామాలయం వీధి కొత్త కాలనీకి చెందిన కాలనీవాసులు మంగళవారం ఎంపీడీవో శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు కొడిపల్లి మండల కేంద్రంలో మాట్లాడుతూ జాతీయ ప్రధాన రహదారి ఇరువైపులా నేషనల్ హైవే ఫుట్ పాత్ ను పాదచారుల కోసం ఏర్పాటు చేసినప్పటికీ దానిని స్వలాభం కోసం కొంతమంది వ్యాపారస్తులు అడ్డగా మార్చుకున్నారని ఏళ్లు గడుస్తున్నా యథేచ్ఛగా వ్యాపారం చేసుకుంటూ పాదాచారులకు ఇబ్బంది కలిగిస్తున్నారని అన్నారు. ఉదయం స్కూల్ పిల్లల్ని పాఠశాల బస్సు ఎక్కించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఫుట్ పాత్ మీద అడ్డంగా సామాన్లు వేయడంతో నడవడానికి వీలేకుండా మారిపోయిందని దాని పక్కన దారి పొడవున కార్లు, బైకులు పార్క్ చేస్తున్నారని స్కూల్ పిల్లలు పాదాచారులు హైవే రోడ్డుపై నడవాలంటే జంకుతున్నారు అన్నారు. ప్రతినిత్యం రహదారిపై ఎన్నో ప్రమాదాలు చూస్తున్నామని అలాంటిది గ్రామంలో చిన్న పిల్లలు, వృద్ధులు, వికలాంగులు ఇలా ఎంతోమంది ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిమ్మకు నీరెత్తినట్లు ఫుట్పాత్ కబ్జాదారులు పేట్రేగిపోతున్నారని మండిపడ్డారు. గతంలో పలుమార్లు ఎంపీడీవోకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో తిరిగి మరోసారి వినతి పత్రాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ గతంలో కబ్జాదారులకు అధికారులచే సూచించినప్పటికీ ఎవరు స్పందించలేదని అన్నారు. వెంటనే ముకుమ్మడిగా నోటీసులు ఇస్తామని లేకుంటే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీఓ కాలీముల్లా,పంచాయతీ కార్యదర్శి వెంకటేశం, కాలనీ వాసులు తిరుమలేష్, వెంకటేశ్వరరావు ,లక్ష్మణ్, నాసర్ ఖాన్, మహేష్,మల్లేష్,యాదవ్,సుధాకర్,నర్సింలు, దశరథ్ పాల్గొన్నారు..

# కార్యదర్శికి మెమో జారీని ఖండిస్తున్నాం

- ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



నర్సాపూర్ జూన్ 24 (సిరి న్యూస్): మాజీ సర్పంచ్ విగ్రహావిష్కరణకు పర్యాటంలో భాగంగా హరీష్ రావు చిప్పలతుర్తి గ్రామంను సందర్శించారు గ్రామ సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు ప్రజలు గ్రామంలో చెత్త ట్రాక్టర్ రావడంలేదని చెత్త ఎక్కడ పడితే అక్కడనే ఉండిపోయిందని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు మా దృష్టికి తీసుకరావడం జరిగింది . దానికి డీ పి ఓ చిప్పలతుర్తి గ్రామ కార్యదర్శికి మెమో జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము రాష్ట్ర స్థాయి కార్యదర్శిలు అందరు గ్రామ పంచాయతీ ట్రాక్టర్ నడుపలేమని ట్రాక్టర్ తాళం చెవిని ఎంపీడీఓలకు ఇచ్చిన విషయం అందరికి తెలిసిన విషయమే గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వాల్సింది పోహి కార్యదర్శులకు మెమో జారీ చేయడం చూస్తుంటే గ్రామ ప్రజల యొక్క సమస్యలపై ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి వుందో అర్థమవుతుంది ఇప్పటికైనా మెమోలు జారి చేయడం బంద్ చేయాలని గ్రామాల పరిశుభ్రతకు నిధులు ,ఇవ్వాలి గ్రామ పంచాయతీ సిబ్బందికి జీతాలు విడుదల చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాము. చిప్పలతుర్తి పంచాయతీ సిబ్బందికి, కార్యదర్శికి సంఘీభావం తెలియచేస్తూ వారి సమస్యలు పరిష్కారం అయ్యే వరకు మేము అండగా ఉంటాము అని ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి అన్నారు.

# పెట్టుబడి వచ్చే.. రైతుల్లో భరోసా నింపే

- 12879 మంది రైతుల ఖాతాల్లో రూ.10,03,95,162 కోట్లు జమ
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

చేగుంట, జూన్ 24 (సిరి న్యూస్) : చేగుంట మండలం లో వానకాలం పంటల సాగుకు, రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాలో పెట్టుబడి సాయం క్రింద జమ చేయబడిందని మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ తెలియచేశారు. వర్షాకాలం పంటకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయం అందించడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, అన్నదాతలు హర్షం వ్యక్తం చేసారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు, వ్యవసాయ పనుల్లో, నిమగ్నమైన వేల, ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించడంతో వ్యవసాయానికి ప్రభుత్వ, అందించిన డబ్బులు ఎంతో ఉపయోగపడతా యని రైతులు తెలియజేశారు. మండలం లో దాదాపుగా 26 వెల కు పైగా ఎకరాల ఖరీఫ్ లో పత్తి, మక్కజొన్న, పెసర, తదితర పంటలను రైతులు సాగు చేస్తుంటారు. మండల వ్యాప్తంగా 12879రైతులు ఉండగా వారికి 100395162 కోట్ల నిధులు పెట్టుబడి సహాయం అందించడం జరిగిందని వ్యవసాయ శాఖ అధికారులు తెలియచేసారు.

**వడ్ల నవీన్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు**



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్, దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ సి హెచ్, శ్రీనివాస్ కి మండల రైతుల ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాను అని తెలియజేశారు

**గడ్డం శ్రీనివాస్ చేగుంట**



చేగుంట పట్టణ కేంద్రం లో నాకు 2:36 ఎకరాల,గుంటల భూమి ఉంది, నాకు రుణమాఫీ జరిగింది, రాష్ట్ర ప్రభుత్వం మాలాంటి రైతులకు రుణమాఫీ చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి, కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

## మంత్రిని కలిసిన జిల్లా గ్రంథాలయ

# చైర్మన్ సుహాసిని రెడ్డి



కొడిపల్లి జూన్ 24 (సిరి న్యూస్): పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం కామారెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో గల హెలిప్యాడ్ వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించారు మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి. అనంతరం నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డిని ని, మెదక్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాస రావు ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు అలాగే మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలంలో జిల్లా గ్రంథాలయ అభివృద్ధి పనుల కోసం టాయిలెట్స్ కాంపౌండ్ వాల్ తదితర వాటికోసం మర్యాదపూర్వకంగా కలిసి నిధుల మంజూరు కోసం లెటర్ ఇవ్వడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. వారికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు , అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## మత్తు పదార్థాలకు

# దూరంగా ఉండాలి

- కుటుంబ సభ్యులకు అందరికీ తెలియాలి
- ఎస్సై మహమ్మద్ గౌస్



కొల్చారం, జూన్ 25 (సిరి న్యూస్): యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ కుటుంబ సభ్యులను సైతం మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా చూడాలని సమాజాన్ని కూడా ఇట్టి విషయాలను తెలియజేయాలని కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ అన్నారు మంగళవారం నాడు మండల కేంద్రమైన కొల్చారంలోని ఎస్సీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈమధ్య తరచూ సైబర్ నేరాలు ఎక్కువ అయ్యాయని వాటిని అరికట్టేలని సూచనలు చేశారు ఎట్టి పరిస్థితుల్లో కూడా ఓటీపీ నెంబర్లను ఎవరికి షేర్ చేయవద్దని యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా ఉండాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని ఆయన అన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉంటే తమ కుటుంబ సభ్యులు స్నేహితులు కూడా మంచి చేసిన వారు అవుతారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అలంకార ప్రాయంగా సిగ్నల్

- కొరవడిన పోలీస్ మున్సిపాలిటీ అధికారులు సమన్వయ లోపం
- ట్రాఫిక్ సిగ్నల్ పనిచేయకపోవడంతో ప్రయాణికుల ఇబ్బందులు



**నర్సాపూర్ జూన్ 24 (సిరి న్యూస్) :** నర్సాపూర్ చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్ గత కొన్నిరోజులుగా పని చేయడం లేదు మెదక్ హైదరాబాద్ జాతీయ రహదారి పై మరియు తూప్రాన్ సంగారెడ్డి రోడ్డుపై నిత్యం వేలసంఖ్యలో ఈ ప్రధాన కూడలి కుండా వాహనాలు దారులు ప్రయాణిస్తూ ఉంటారు సిగ్నల్ దాటే సమయంలో ప్రాణాలు అర చేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఉంది వాహనదారులు అడ్డు అదుపు లేకుండా విచక్షణ రహితంగా వాహనాలు నడుపుతున్నారు కొందరు సిగ్నల్ పడుతుంది ఏమో అని వాహనాలను నిలిపితే మరి కొందరు వాళ్ల ఇష్టా రీతిలో వాహనాలు నడుపుతున్నారు ఈ ట్రాఫిక్ సిగ్నల్ బాగు చేయుటకు మున్సిపల్ అధికారులు కానీ పోలీసులు పట్టించుకోకపోవడంతో ఇద్దరి మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తుంది. కనీసం నియోజకవర్గంలో నాయకులు కూడా పట్టించుకోవడంలేదని వాదన ఉన్నది. సాయంత్రం సమయంలో పాఠశాల కళాశాల విద్యార్థులు ఈ కూడలి దాటి సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ కూడలి దాటించుటకు ఒక పనిగా పెట్టుకున్నారు. సాయంకాలంలో పోలీసులు ఈ చౌరస్తాలో వాహనాలు తనిఖీలు చేసి చెలానులు వసూలు చేస్తారు కానీ ట్రాఫిక్ సిగ్నల్ పనిచేయడం లేదనే విషయం మాత్రం కనిపించడం లేదు . సీసీ కెమెరాలు లేకపోవడంతో వాహనదారులు తమ ఇష్టారీతి లో వెళుతున్నారు. నిఘా నేత్రాలను ఏర్పాటు చేయడంలో పోలీస్ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వెంటనే



మున్సిపల్, పోలీస్ శాఖ ఈ ట్రాఫిక్ సిగ్నల్ ను బాగు చేసి ప్రమాదాలు గురి కాకుండా చూడాలని వాహనాదారులు ప్రజలు కోరుచున్నారు..

# ఉత్సాహంగా రైతు విజయోత్సవ సంబురం

- మెదక్ జిల్లాలో అట్టహాసంగా రైతు విజయోత్సవ కార్యక్రమం
- జిల్లాలో 2,55,637 మంది రైతుల ఖాతాల్లో రూ. 214.13 కోట్లు జమ
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్, జూన్ 24 (సిరిన్యూస్) :** జిల్లావ్యాప్తంగా రైతు వేదికల వద్దకు అన్నదాతలు స్వచ్ఛందంగా తరలివచ్చి రైతు భరోసా నిధులు తొమ్మిది రోజుల వ్యవధిలోనే పూర్తి స్థాయిలో బ్యాంకు ఖాతాలలో ప్రభుత్వం జమ చేయడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం చేశారని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. కొల్చారం మండలం రైతు వేదిక నుండి ఆదర్శ రైతులతో కలిసి పాల్గొన్న కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ తదితరులు పాల్గొన్నారు. కొల్చారం మండలం రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖీ కార్యక్రమంలో రైతులు ఆసక్తిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ..రైతులకు భరోసా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం - 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు విడుదల చేసిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తోంది. ఈ దిశగా ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అద్భుతమైన నిర్ణయాలు తీసుకుంటుందని ఆకలి తీర్చే అన్నదాతలకు, ఆర్థికంగా వెసులుబాటు కల్పించేందుకు రైతులకు బలాన్ని ఇచ్చే విధంగా 'రైతుకు భరోసా' కార్యక్రమాన్ని చేపట్టిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా గత 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. అని అన్నారు. ఇది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా, రైతుకు ఉన్నత గౌరవాన్ని కలిగించడమే లక్ష్యంగా చేపట్టిన చర్యగా పేర్కొనవచ్చు. ఇది ప్రభుత్వ బాధ్యతతో పాటు ప్రజల పట్ల నిబద్ధతకు నిదర్శనంగా పేర్కొన్నారు.. ఈసందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ.. ఆకలి తీరే అన్నదాతకు ఆర్థిక దిక్కుగా నిలవాలన్నదే మా ప్రభుత్వ ధ్యేయం. రైతుల హక్కులను కాపాడటమే కాదు, వారికి అవసరమైన సహాయం ఇవ్వడంలో ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రైతు వేదిక నుండి ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు..



## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శైలజ




**శివంపేట్ జూన్ 24 (సిరీ న్యూస్):** శివంపేట మండల పరిధిలోని జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శైలజ ఆధ్వర్యంలో పిల్లలకు జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు మారకద్రవ్యాల గురించి అవి ఏ విధంగా అమ్మబడుతాయి ఏవిధంగా కనబడతాయి వాటిని ఎలా గుర్తించాలో తెలియపరచడం జరిగింది చిన్నతనంలోనే మారకద్రవ్యాలు గురించి తెలుసుకోవడం వల్ల ఆరోగ్యం చాలా కాపాడుకోవచ్చు . మరియు సమాజాన్ని కూడా కాపాడవచ్చుఅని తెలిపారు. చిన్నతనం నుండే మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని ఎవరైనా ఎక్కడైనా అమ్మిన లేదా వాడకం లో ఉన్న వారిని వెంబడి గుర్తించి తెలియపరిచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి కరుణ శీలా మరియు ఐసిడిఎస్ మండల సూపర్వైజర్లు వసుమతి సంతోష, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ఫిర్దోష్ మెహద, మిషన్ కోఆర్డినేటర్ సంతోషి మరియు కళాశాల సిబ్బంది అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు..

## సొంత నిధులతో చెట్లను తొలగింపజేసిన పీఏసీఎస్ చైర్మన్



**శివంపేట్ జూన్ 24 (సిరి న్యూస్) :**

శివంపేట మండల గ్రామమైన కొంతాన్ పల్లి నుండి గొల్లపల్లి, పోతులబొగుడ వెళ్లే రోడ్డుకు ఇరువైపులా చెట్లు పొదలు మూసుకోపోవడంతో ఆర్టీసీ బస్సు వాళ్లు చెట్లు పొదలు సాపు చేసే వరకు రామని చెప్పారు స్కూల్ పిల్లలకు పెద్దలకు రోడ్డుకు ఇరువైపులా చెట్లు పొదలు మూసుకుపోయి ఆక్సిడెంట్లు మరియు కోతులు భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. అని గ్రామస్తులు కొంతాన్ పల్లి స్కూల్లో చదువుకునే ఆ గ్రామాలకు చెందిన పిల్లలకు చాలా ఇబ్బంది అవుతుందని వాళ్ల తల్లిదండ్రులకు చెప్పడంతో వారు శివంపేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి కి చెప్పడంతో సొంత నిధులతో 15000 లు వారి కోరిక మేరకు జేసీబీతో రోడ్డుకు ఈరువైపులా చెట్లను పొదలను తొలగింపజేశారు.అడిగిన వెంటనే స్పందించడంతో తల్లిదండ్రులు పి ఎస్ ఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోవిభూతి రాజు పెంజర్ల నరసింహ మస్కూర్ కుమార్ బోల నరసింహ బోల రాజు మస్కూర్ మల్లేష్ మస్కూర్ గోపాల్ మస్కూరి శకుంతల ఎల్కంటి రాజు బొల్ల మహేష్ కొంతంపల్లి ఆకుల నరేష్ సాకలి శ్రీను కలసి జెసిపి తెప్పించి రోడ్డు ఈరువైపులా చెట్లను పొదలను తొలగింప చేయడానికి సహకరించారు.

# రైతు భరోసా పథకంతోనే ప్రభుత్వ సాయం



- రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎస్ ఐ, చైతన్య కుమార్ రెడ్డి

**చేగుంట జూన్ 24 (సిరి న్యూస్) :** రాష్ట్ర సచివాలయం ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం జరిగిన రైతుభరోసా సంబరాల్లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రైతులతో మాట్లాడారు. హైదరాబాదులోని రైతునేస్తం వేదిక నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రితో పాటు, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చేగుంట మండల్ చందాయిపెట్ గ్రామ రైతు వేదికలో నిర్వహించిన రైతు భరోసా కార్యక్రమంలో చేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని రైతులతో కలిసి వీక్షించారు. అనంతరం ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రైతు భరోసా పథకం ద్వారా విత్తనాలు, ఎరువులు, యాంత్రికరణ, పనుల కోసం అవసరమైన పెట్టుబడి కోసం, ప్రభుత్వం సహాయం అందిస్తుందని, ఇది రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. ఇప్పటికే మండలం లో ఉన్న 12879మంది రైతులకు 10,03,95,162, రూపాయలు రైతుబంధు పడింది అని తెలిపారు.. ఈకార్యక్రమంలో వ్యవసాయ క్లస్టర్ అధికారి శోభారాణి, ఏ,ఎస్ఐ. సమియోద్దీన్, రైతులు పబ్బ నాగేష్ గుప్తా, ఆనందాస్ ఆంజనేయులు, అచ్చంపేట యాదగిరి, బాసరాజు, బజాజ్ స్వామి గౌడ్, తలారి రాములు, దామోదర్ రెడ్డి,బాలమల్ల, ప్రవీణ్, రవీందర్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ ప్లాంట్లపై చర్యలు తీసుకోండి



- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వైనం
- పది సంవత్సరాలుగా టాక్స్ ఎగ్గొడుతున్న సోలార్ ప్లాంట్లు
- రైతులు నడిచే నక్ష బాటలు, నీటిపారుదల కాలువలు ఎలా మూస్తారు
- అక్రమాలకు పాల్పడుతున్న సోలార్ ప్లాంట్లపై చర్యలు తీసుకోండి
- అల్లాదుర్గం నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు బ్రహ్మం

**టేక్మాల్, జూన్ 24 (సిరి న్యూస్):** టేక్మాల్ మండలంలో 10 సంవత్సరాలుగా పంచాయతీలకు పన్ను కట్టకుండా సోలార్ ప్లాంట్ నిర్వాహకులు సుమారు కోటి 15 లక్షల ప్రభుత్వానికి చెల్లించడం లేదని అల్లాదుర్గం నియోజకవర్గం సాధన సమితి అధ్యక్షులు బ్రహ్మం ఆరోపించారు. సందర్భంగా టేక్మాల్ మండల కేంద్రంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ టేక్మాల్ మండలంలోని సోలార్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, దినకర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సోలార్ ప్లాంట్ లో కాకుండా వివిధ ప్లాంట్ల వద్ద చట్ట విరుద్ధంగా రైతుల నడిచే నక్ష బాట, నీటిపారుదల కాలువలు మూసి వేయడం ఏమిటని ప్రశ్నించారు. సీతా నగర్ నుండి బాచారం, కోరంపల్లి హసన్ మహ్మద్ పల్లి తాండ, జింకొని భాయ్ తాండ నుండి టేక్మాల్, పాల్వంచ నుండి తాండ, అనేక కాల్వలు ఉన్నాయని వీటిని మూసి వేయడం వల్ల రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై కలెక్టర్కు కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. దుబ్బగుట్ట నుండి నక్ష బాట, కాలువలు మూసివేసి కాంపౌండ్ వాల్, నిర్మించడం వల్ల వెంకటేశ్వర ఆలయానికి వెళ్లడానికి జాతర సమయంలో భక్తులకు అంతరాయం ఏర్పడుతుందని, రైతులు పొలాలకు వెళ్లేందుకు అనేక కష్టాలు గురవుతున్నారని పేర్కొన్నారు. దీనిపై ఆయా గ్రామాల ప్రజలు అధికారులకు ఫిర్యాదు చేసిన సోలార్ ప్లాంట్లపై ఇంతవరకు చర్యలు తీసుకోలేదని తెలిపారు. నక్ష బాట కాలువలపై ఇప్పటికైనా అధికారులు చట్ట విరుద్ధంగా కట్టిన కాంపౌండ్ గోడనిర్మాలను తొలగించాలని ఆ గ్రామాల ప్రజలు కోరుతున్నారని ప్రజలకు న్యాయం జరగకపోతే న్యాయ స్థానాన్ని ఆశ్రయించవలసి వస్తుందని తెలిపారు. అలాగే సామాన్య పేదవాడు ఇంటి విద్యుత్ బిల్లు ఒక్క నెల బిల్లు చెల్లించకపోతే విద్యుత్ అధికారులు విద్యుత్ నిలిపివేస్తారు. కాని ఇక్కడ సంబంధిత అధికారులు కొన్ని సంవత్సరాలుగా పంచాయతీలకు అనగా బాచారం, అసద్ మహమ్మద్పల్లి, ఏలకుర్తి, కాదులూరు, సాలోజిపల్లి, కోరంపల్లి, తో పాటు టేక్మాల్ పంచాయతీలకు పది సంవత్సరాలుగా టాక్స్ పన్ను కోటి 15 లక్షలు చెల్లించాల్సి ఉన్న ప్రైవేట్ సోలార్ ప్లాంట్ల పై కఠిన చర్యలు తీసుకోకుండా ఎందుకు నిమ్మకు నీరెత్తినచగా అర్థం కావడం లేదన్నారు. వెంటనే సోలార్ ప్లాంట్ నిర్వాహకులు నక్ష బాటలను, కాలులను వదిలేయాలని, పంచాయతీలకు టాక్స్ చెల్లించాలని లేనియెడల , న్యాయ పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## రైతు భరోసా సంబురాలు

- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం
- శివంపేట్ పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి

**శివంపేట్ జూన్ 24 (సిరీ న్యూస్) :** రాష్ట్ర వ్యాప్తంగా.. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసి, ఇప్పటి వరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, ధన్యవాదాలు తెలుపుతూ శివంపేట్ మండల్ దొంతి రైతు వేదికలో రైతు భరోసా సంబరాలు మరియు ముఖ్యమంత్రి చిత్రపటానికి శివంపేట్ పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి పాలాభిషేకం చేశారు.. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ భువనేశ్వరి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, శివంపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీకాంతం రావు,భాస్కర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, రైతులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది



# మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన



**వెల్దుర్తి జూన్ 24 (సిరి న్యూస్) :** వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలనపై ఎస్ఐ రాజు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం స్థానిక ఎస్సై రాజు మాట్లాడుతూ విద్యార్థులు మాధక ద్రవ్యలకు బానిస కాకూడదని, ఒకవేళ బానిస అయితే చదువులో వెనుక పడుతున్నాము అని, బానిస కాకుండా ఉండాలని ఆ విధంగా అయితే మీ జీవితంలో పై స్థానానికి ఎదగగలరని తెలియజేశారు. సెల్ ఫోన్ కు బానిస కాకూడదని వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ కూడా వాడకూడదని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య మరియు ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, చార్లెస్,నరసింహారెడ్డి, పద్మజ, శైలజ, అర్చన, నవనీత, జయసుధ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- సీఐ జాన్ రెడ్డి



**నర్సాపూర్ జూన్ 24 (సిరి న్యూస్):** జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాలు మేరకు నర్సాపూర్ పట్టణంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు.. ఇక కార్యక్రమంలో నర్సాపూర్ ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు మారకద్రవ్యాల ఏ విధంగా అమ్మబడుతాయి ఏ విధంగా కనబడతాయి వాటిని ఎలా గుర్తించాలో అనే విషయాలను తెలియజేశారు చిన్నతనంలోనే మాదకద్రవ్యాల గురించి తెలుసుకోవడం వలన ఆరోగ్యం చాలా కాపాడుకోవచ్చు . మరియు సమాజాన్ని కూడా కాపాడవచ్చు అని తెలిపారు. చిన్నతనం నుండే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎవరైనా ఎక్కడైనా అమ్మిన లేదా స్వీకరిస్తున్న వారిని వెంటనే గుర్తించి తెలియపరిచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై లింగం ఐసిడిఎస్ సూపర్ వైజర్ లు సరళ కుమారి ,కవిత బాలల పరిరక్షణ కోఆర్డినేటర్, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ లక్ష్మీ ప్రసన్న మరియు పోలీస్ శాఖ మరియు అటవీశాఖ సిబ్బంది ,కళాశాల సిబ్బంది అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే జీఎంఆర్‌ను కలిసిన నూతన మున్సిపల్ కమిషనర్లు

**పటాన్ చెరువు, జూన్ 24 (సిరి న్యూస్) :** ఇటీవల జరిగిన బదిలీలలో తెల్లాపూర్, గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్లుగా బదిలీపై వచ్చిన అజయ్ కుమార్ రెడ్డి, వెంకట రామయ్యలు మంగళవారం పటాన్ చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. మున్సిపాలిటీల అభివృద్ధిలో కమిషనర్లది అత్యంత కీలక పాత్ర అని, ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, బాల్ రెడ్డి, సోమిరెడ్డి, మేఘా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి



## మంజూరు కాపీ వచ్చినంక ఇల్లు ఇవ్వకపోవడంపై మండిపడ్డ బీజేపీ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్

**వెల్దుర్తి జూన్ 24 (సిరిన్యూస్) :** వెల్దుర్తి మండలం మానేపల్లి గ్రామంలో మంగళవారం అమ్మకోసం మొక్క అనే కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ కార్యక్రమం ముగించు కొని వస్తున్న దారిలో మంగల్పర్తి గ్రామంలో భూపతి ఇంటి వద్ద ఆగడం జరిగింది అక్కడ వారి యొక్క ఇంటిని పరిశీలిస్తే పాత రేకులతో చిన్న ఇంటిలో వారి జీవనం కొనసాగిస్తున్నారు గ్రామంలో వచ్చినటువంటి ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన భూపతి, యాదగిరి లాంటి నిరుపేద లకు గుడిసెలలో జీవిస్తున్న వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను గుర్తించి కార్యకర్తలకు మాత్రమే ఇండ్లు ఇవ్వడం జరుగుతుంది అని అధికారులపై మండిపడ్డారు. మంజూరు పత్రం వచ్చిన తర్వాత కూడా ఇల్లు కేటాయించకపోవడంపై అధికారులపై జిల్లా అధ్యక్షుడు మండిపడ్డారు. ప్రభుత్వం నుంచి వచ్చి నిధులు ఏవైనా ఉంటే నిరుపేదలకు మాత్రమే అందేలా చూడాలి.. మాది ప్రజా ప్రభుత్వమని గొప్పలు చెప్పుకోని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా కళ్ళు తెరిచి నిజమైన అర్హులకు మాత్రమే ఇళ్లను కేటాయిం చాల్సిందిగా మెదక్ జిల్లా బిజెపి శాఖ తరపున డిమాండ్ చేయడం జరిగింది. మీరు ఇచ్చే ఈ నిధులు మీ ఇంట్లో నుండి ఇవ్వడం లేరు ఇది ప్రజల సొమ్ము ప్రజల కోసం నిజమైన నిరుపేద లకు అందేలా చూడాలని వారు డిమాండ్ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు అంగడిపేట శ్రీనివాస్ గౌడ్ మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- మీ భవిష్యత్తు బంగారుమయం
- మత్తు చేస్తుంది జీవితాన్ని చిత్తు
- విద్యార్థులు విద్యపైనే ఫోకస్ పెట్టాలి
- విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు.
- మత్తు పదార్థాలపై అవగాహన
- కౌడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి



**కౌడిపల్లి జూన్ 24 (సిరి న్యూస్) :** విద్యార్థులు మారకద్రవ్యాలకు దూరంగా ఉంటే భవిష్యత్తు బంగారు మయం అవుతుం దని , మత్తు పదార్థాలతో జీవితం చిత్తవుతుం దని విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులు కేవలం చదువుపై దృష్టి పెట్టాలని ఎస్సై రంజిత్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. మంగళవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మెదక్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గంజా యి మత్తు పదార్థాల నియంత్రణపై మండల కేంద్రమైన కౌడిపల్లి లోని జిల్లా పరిషత్తు ఉన్నత బాలుర పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై రంజిత్ రెడ్డి విద్యార్థులకు గంజాయి మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చదువు పైన దృష్టి కేంద్రీకరించాలని ఎలాంటి చెడు వ్యసనాలకు మత్తు పదార్థాలకు బానిస కావద్దని సూచించా రు. మారకద్రవ్యరాలతో ఎంతో మంది జీవితాలు నాశనమయ్యాయని విద్యార్థి దశ నుండి సమాజంలోని రుగ్మతులను తెలుసుకో వాలని అన్నారు. విద్యతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని అందువల్ల విద్యార్థులు కేవలం చదువుపైనే దృష్టి కేంద్రీకరించాలన్నారు. చిన్ననాటి నుండి సామాజిక బాధ్యత అలవర్చు కోవాలన్నారు. మారకద్రవ్యాలను విషయాలు తమ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు తెలియ జేయునన్నారు. సెల్ ఫోన్లకు వీలైనంత దూరంగా ఉండాలి అన్నారు. సైబర్ నేరాల పట్ల విద్యార్థులు ఇళ్లలో తల్లిదండ్రులతో చర్చిం చాలన్నారు. వారికి దానిపై క్లుప్తంగా వివరిం చాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నెలల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండా లన్నారు. సెల్ ఫోన్లు అవసరం మేరకే వాడాల న్నారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఐ పోలీసు సిబ్బంది ప్రధానోపాధ్యాయురాలు పద్మ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు యువత చేతిలోనే

- సీఐ మహేష్ గౌడ్

**సదాశివపేట, జూన్ 24 (సిరి న్యూస్) :** సదాశివపేట మండలంలోని ఆత్మకూరు గ్రామంలో సదాశివపేట పోలీస్ సీఐ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో మాద కద్రవ్య నిర్మూలన అవగాహన కార్యక్రమం వారోత్సవాల సందర్భంగా ఆత్మకూరు గ్రామంలోనీ హై స్కూల్ లో మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు విద్యార్థు విద్యార్థులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు మరియు గ్రామ యువత పాల్గొనగా తహసి ల్దార్ సరస్వతి ముఖ్య అతిథిగా పాల్గొనగా సుమారు 50 పళ్ళ మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మహేష్ గౌడ్, తాసిల్దార్ సరస్వతి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వాడడం వలన జరిగే దుష్పరిమా ణాలు గురించి వివరించడం జరిగింది. నేటి బాలలే రేపటి పౌరులను దేశ భవిష్యత్తు విద్యార్థులు యువత చేతిలోనే ఉంటుంద న్నారు. మాదకద్రవ్యాలు తీసుకోవడం ద్వారా మానసికంగా, శారీరకంగా అనారోగ్యానికి గురికావాల్సి వస్తుందన్నారు.

# వెల్దుర్తి మండల రైతు వేదికలో సంబురాలు

- జై కాంగ్రెస్..జై సోనియమ్మా.. జై రేవంత్ నినాదాలతో మిన్నంటిన సంబురాలు



**వెల్దుర్తి జూన్ 24 (సిరి న్యూస్) :** వెల్దుర్తి మండల రైతు వేదికలో రైతు భరోసా సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మంత్రి వర్గం తో కలసి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలంలో రైతులతో ముఖాముఖీ మాట్లాడారు. రైతుల అభివృద్దే ధ్యేయంగా ప్రజాపాలన అందిస్తుందని అందులో భాగంగానే వానాకాలంలో రైతుల పెట్టుబడి కోసం కేవలం 9 రోజుల్లో రూ. 9వేల కోట్లు రైతుల ఖాతాలోకి వేసి ఆదుకున్నట్లు సీఎం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వెల్లడించాడంతో రైతులు హర్షధ్వనాలు.. జై సోనియామ్మ..జై కాంగ్రెస్.. జై రేవంత్ నినాదాలతో రైతు వేదికలు మిన్నంటాయి. కార్యక్రమంలో మండల నాయకులు నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కొత్త ముక్తా భాయ్, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, వెల్దుర్తి పట్టణ అధ్యక్షుడు మల్లేశం చారి, మల్లేశం ముదిరాజ్, జగ్గ శంకరయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ కృష్ణ గౌడ్, నాయకులు నంబూద్రి, ఏఓ ఝాన్సీ ఏఈఓ వందన, మజీద్ అలీ, రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత హోమియో వైద్యశిబిరం



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 24 (సిరి న్యూస్) :** సంగారెడ్డి 9వార్డు ఆర్టీసీ కాలనీలో ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. సంగారెడ్డి పట్టణం లోని గొల్లగూడెం 9వార్డు ఆర్టీసీ కాలనీలో శ్రీరామ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెన్నార్ హోమియోపతి హాస్పిటల్ వారి సౌజన్యంతో స్థానిక కాలనీ వాసులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీటీసీ లాడే మల్లేశం పాల్గొని శ్రీరామ అసోసియేషన్ సభ్యులతో కలిసి వైద్య శిబిరాన్ని ప్రారం భించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మల్లేశం, రాజేశ్వర్ స్వామి మాట్లాడుతు హోమియో పతి ద్వారా ఇంగ్లీష్ మందులకు స్వస్తి పలుకుతూ.. ఇంటింటా ఆరోగ్యమే మహాభాగ్యంగా విలసిల్లాలి అనే తపనతో ఎమ్మెన్నార్ మెడికల్ కాలేజీ వల్ల సౌజన్యం తో ప్రతి మంగళవారం శ్రీ రామ అసోసియేషన్ షెడ్డు లో నిర్వహించే ఉచిత హెల్త్ చెకప్ చేయించుకొని ఉచితంగా మందులు తీస్కొని అనారోగ్యాన్ని ఆరోగ్యాంగా మార్చుకోవాలని.. ఆర్టీసీ కాలనీ గొల్ల గూడెం గణేష్ నగర్ సాయినగర్ సండేమార్కెట్ కాలనీ వాసులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ అసోసియేషన్ అధ్యక్షులు మాణిక్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ స్వామి, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ సురేష్ గౌడ్ యాదయ్య రాములు అనీల్ సంగమేశ్వర్ ప్రభు సత్యనారాయణ తో పాటు ఇతర సభ్యులు ఆర్టీసీ కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి 2వ డ్యూటీ మీట్ ముగింపు కార్యక్రమం



- రిజర్వ్ డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ పనితీరును పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 24 (సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ విభాగాలైన డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టిమ్ పనితీరును జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు జాగిలాల నుండి గౌరవ వందనం అందుకున్న జిల్లా ఎస్పీ, జాగిలాలు నేర స్థలంలో బాంబులను, గంజాయి వంటి మాదక ద్రవ్యాలను ఏవిధంగా గుర్తిస్తాయని, డాగ్ హ్యాండ్లర్ ప్రత్యక్షంగా చూపించడం జరిగింది. బాంబు డిస్పోజల్ టీం విఐపి వెళ్ళే రోడ్డు మార్గాలను, మీటింగ్ ప్రదేశాలను ఏ విధంగా సర్చ్ చేయడం జరుగుతుందని, డీప్ సర్చ్ మెటల్ డిటెక్టర్ ద్వారా భూమి లోపల పాతిపెట్టిన మందుగుండు సామాగ్రిని ఏ విధంగా నివృత్తి చేయడం జరుగుతుందని, ప్రవేశ ద్వారాల వద్ద ఏర్పాటు చేసే డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్, హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టర్ల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా స్థాయిలో పోలీసు అధికారులు, సిబ్బందిలో ప్రతిభను వెలికితీసేందుకు పోలీసు డ్యూటి మీట్.. నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం చాలా కీలకం అని, ఈ పోటీలలో రాణించిన వారిని జోనల్ స్థాయిలో నిర్వహించబడే పోలీస్ డ్యూటీ మీట్ కు ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ గారు తెలియజేశారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంబడి ఎ.ఆర్ డియస్పీ నరేందర్, అడ్మిన్ ఆర్.ఐ. రామరావ్, ఆర్.ఐ రాజశేఖర్ రెడ్డి, డానియెల్, డాగ్ హ్యాండ్లర్స్ జగధీశ్వర్, మొగులయ్య, అంజయ్య, విశ్వనాత్, హనుమంతు, బాంబ్ డిస్పోజల్ టిమ్స్ ఉండి హరిసింగ్, జియా, ఇమ్రాన్, నారాయణ రావ్, షఫ్ఫి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఏఐటీయూసీ జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయండి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్



**నారాయణఖేడ్ జూన్ 24 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ ఏఐటీయూసీ సంగారెడ్డి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ కరపత్రం విడుదల సందర్భంగా తెలిపారు. ఈసందర్భంగా కార్మిక సమస్యల పైన నిరంతరం రాష్ట్ర వ్యాప్తంగా దేశ వ్యాప్తంగా ఆందోళన చేపడతారని అన్నారు. కార్మికుల సమస్యల పైన నిరంతరం పోరాటా లు నిర్వహిస్తుందన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలను ఎప్పటికప్పుడు ఖండిస్తూ కార్మికుల పక్షాన నిలబడుతున్న సంఘం ఏఐటియుసి అన్నారు. మహాసభలు సంగారెడ్డి పట్టణంలోని టీఎన్జీవో భవన్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఈ మహాసభలో అంగన్వాడి, ఆశ వర్కర్లు, మధ్యాహ్న భోజన సిబ్బంది, ఎఫ్ సి ఐ అమాలి కార్మికులు, గ్రామపంచాయతీ మున్సిపల్ గవర్నమెంట్ హాస్పిటల్ లో పనిచేసే కార్మికుల సమస్యల పైన ఏఎన్ఎం సమస్యల పైన ఈ మహాసభలో చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా యూసుఫ్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు పాల్గొంటారన్నారు. ఈ జిల్లాలో ఉన్న కార్మికుల సమస్యల పైన ఈ మహాసభ చర్చించడం జరుగుతోందని తెలిపారు. ఈ మహాసభలో తీసుకున్న నిర్ణయాలను అమలయ్యే వరకు ఎఐటియుసి ఆధ్వర్యంలో పోరాట నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి బి లక్ష్మి జిల్లా నాయకులు చిరంజీవి భవనానిర్మాణ సంఘం జిల్లా అధ్యక్షులు పిల్లి శ్రీకాంత్ ఉపాధ్యక్షులు కుమ్మరి రాజు, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

# రైతన్నకు అండగా పడమటి అనంతరెడ్డి

**కొండాపూర్, జూన్ (సిరి న్యూస్) :** రైతు బాగుంటే దేశం బాగుంటుంది అనే ఉదేశ్యంతో కొండాపూర్ మండలం గుంతపల్లి గ్రామంలో రైతన్న కు తన వంతుగా సహాయం చేయాలనే సంకల్పం తొ బి ఆర్ యస్ యువ నాయకులు రైతు బంధావుడు పడమటి అనంతరెడ్డి తన స్వగ్రామం గుంతపల్లి లో 20 లక్షల సొంత నిధులతో భూమి ఉన్న 400 వందల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 5 ఎరువు బస్తాల పంపిన చేసి రైతు కలలో ఆనందాన్ని నింపారు. ఈ సందర్భంగా రైతన లు అనంత్ రెడ్డి కు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేసారు



# మాదకద్రవ్యాలకు బానిస కావద్దు

- అదనపు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 24 (సిరి న్యూస్) :** అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం వారోత్సవాలలో భాగంగా మిషన్ పరివర్తన నష ముక్త్ భారత్ మరియు మహిళా శిశు దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం అదనపు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ కళాశాల విద్యార్థులతో కలిసి వెలుగు కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. భారతదేశాన్ని నశా ముక్త భారత్ గా నిర్మించాలని, యువత చెడు అలవాట్లకు బానిస కాకూడదని డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరినారు. మత్తు పదార్థాలకు బానిసై చదువులు పాడు చేసుకోవద్దని ఉన్నత చదువులు చదువుతూ యువత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను కోరారు. అనంతరం విద్యార్థులతో నష ముక్త్ భారత్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారి మున్సిపల్ కమిషనర్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్, జిల్లా పోలీసు అధికారులు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశం, జిల్లా మహిళా సాధికారత సమన్వయకర్త పల్లవి, జెండర్ స్పెషలిస్ట్ విశాల, నష ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ఉమేరా సహిష్ట, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణంపై అవగాహన



**నారాయణఖేడ్ జూన్ 24 (సిరిన్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై నారాయణఖేడ్ మున్సిపాలిటీ వార్డు అధికారులకు అవగాహన కల్పించినట్లు హౌసింగ్ డీఈఈ సతీష్ తివారి తెలిపారు. మంగళవారం నారాయణఖేడ్ మండల పరిధిలోని జూకల్ తాండాలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ తో కలిసి వార్డు ఆఫీసర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇల్లు అర్బన్ మున్సిపాలిటీలో ఓరియంటేషన్ కార్యక్రమంపై అధికారులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. లబ్ధిదారులు చేపట్టాల్సిన ఇంటి నిర్మాణం, బిల్లులు అందే విధానంపై, నిర్మాణం జరిగిన ప్రదేశంలో ఆన్లైన్లో ఫోటోలు అప్లోడ్ చేయడంపై అవగాహన కల్పించామన్నారు. అర్హులకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు అధికారుల సూచన మేరకు నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. హౌసింగ్ ఏఈలు వంశి, అంకుష్, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు పండరి, సత్యనారాయణ, సంజీవులు, కృష్ణ, రుక్మారెడ్డి, ప్రవీణ్, నయీమ్, సాయిలు, సంజీవులు, దేవీ ప్రసాద్ పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 24 (సిరి న్యూస్) :** మాదక ద్రవ్యాల దుర్వినియోగం, జూన్-26 యాంటీ డ్రగ్ డే అక్రమ రవాణా నిర్మూలనే లక్ష్యంగా వివిధ శాఖల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాల దుర్వినియోగం నిర్మూలనకై సంగారెడ్డి జిల్లా ప్రజలు, యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని ఎస్పీ పిలుపునిచ్చారు. భావితరాలకు మంచి సమాజాన్ని అందించాలన్న సదుద్దేశ్యంతో జూన్ 26 యాంటీ డ్రగ్ డే ను పురస్కరించుకొని, వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత మాదక ద్రవ్యాల దుర్వినియోగం వలన కలిగే నష్టాలను గుర్తెరగాలని, మత్తులో జీవితాలకు చిత్తవుతాయని గుర్తించాలని అన్నారు. జిల్లాలో ఎవరైన గంజాయి వంటి ఇతర మాడా ద్రవ్యాలను విక్రయించినా, అక్రమ రవాణా చేసినా, వినియోగించినట్లు గుర్తించినట్లైతే వెంటనే జిల్లా ఎస్న్యాబ్ 8712656777 నంబర్కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, సమచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడుతాయని ఎస్పీ తెలియజేశారు.

# సర్కార్ సార్.. పైసా వసూల్?

- ఖేడ్ తహసీల్దార్ కార్యాలయంలో లంచావతారం




**నారాయణఖేడ్ జూన్ 24 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలు ఎక్కువ శాతం వ్యవసాయం మీదే ఆధారపడి జీవిస్తుంటారు. నారాయణఖేడ్ కి దగ్గరగా ఉన్న స్కూల్ తాండ, మనసుల్ పూర్ ప్రాంతం స్థిరాస్తి వ్యాపారాల్లోనూ ముందుండడంతో భూ మాఫియా కదలికలు ఎక్కువ గానే ఉంటాయి. ఈ క్రమంలో రైతుల భూములు అందులో ఉండే చిక్కులును తీర్చి రక్షణగా నిలవాల్సిన రెవెన్యూ శాఖ ఉద్యోగులు వారి నుంచి అందిన కాడికి అడ్డగోలుగా వసూలు చేస్తున్నారు. ఈసీలాంటి చిన్న కాగితాలు కావలసిన, పాసుబుక్కులు ఇవ్వాల్సి ఉన్న.. ధృవపత్రం కావాలన్నా, క్యాస్ట్, ఇన్కమ్, లోకల్, సర్టిఫికెట్లు ఏది కావాలన్నా అడిగినంత ఇవ్వాల్సిందే భూమి రిజిస్ట్రేషన్ల కోసం అయితే భూమి విలువను బట్టి కమిషన్లు వసూలు చేస్తున్న ఉదాంతాలు మెండుగా వినిపిస్తున్నాయి. వృద్ధులాలైన గిరిజన మహిళకు తన భూమిని మన వళ్ళ పేరు మీద మార్చడానికి లంచం డిమాండ్ చేయడంతో నారాయణఖేడ్ తాసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగింది. మండల పరిధిలోని కొండాపూర్ స్కూల్ తండాకు చెందిన లక్ష్మీబాయికి ఖేడ్,మున్సిపల్ పరిధిలోని మనుసుల్ పూర్, శివారులో ఎకరం భూమి ఉంది. ఆ భూమిని తన సొంత మన వళ్ల అయినా వినోద్, శ్రీకాంత్ ల పేరుమీద గిఫ్ట్ రిజిస్ట్రేషన్ కోసం నాలుగు రోజుల నుండి నారాయణఖేడ్ తహసిల్ కార్యాలయం తిరుగుచుండగా అధికారులు అప్పుడు కరుణించి ఆయా రికార్డులు పరిశీలించిన అధికారులు రిజిస్ట్రేషన్లకు సంబంధించి నమోదు చేసుకుని స్లాట్ బుక్ చేసి ఫోటోలు కూడా తీసుకున్నారు. రిజిస్ట్రేషన్ కోసం సోమవారం రావాల్సిందిగా లక్ష్మీబాయికి అధికారులు చెప్పగా అక్కడి నుంచి వెళ్ళిపోయింది. అధికారులు చెప్పిన ప్రకారం సోమవారం కార్యాలయానికి వచ్చిన లక్ష్మీబాయి రిజిస్ట్రేషన్ కోసం ఎదురుచూసింది. డబ్బులు ఇస్తేనే రిజిస్ట్రేషన్ చేస్తామని తహసీల్దార్ హసీనా బేగం చెప్పడంతో విసిగిపోయిన గిరిజన మహిళ లక్ష్మీబాయి తన మనవాళ్లు కుటుంబ సభ్యులతో కలిసి కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగింది. భూమి రిజిస్ట్రేషన్ చేసేంతవరకు ఆందోళన విరమించేది లేదని తెగేసి చెప్పగా సిబ్బంది వచ్చి ఆమెకు సర్ది చెప్పి ఆఫీసులోకి తీసుకువెళ్లారు. ఈవిషయంపై తహసీల్దార్ హసీనా బేగం,ను వివరణ కూరగా డబ్బుల కోసం లక్ష్మీబాయిని తను వేధించలేదని మొత్తం మనవాళ్లు పేరు మీద భూమి రిజిస్ట్రేషన్ చేస్తే ఆమె జీవనాధారం ఏమిటని మాత్రమే అడిగానని ఇక లక్ష్మీబాయి కూతుర్లను కూడా రిజిస్ట్రేషన్లకు తీసుకురావాలని సిస్టం చేసినట్టు తాసిల్దార్ తెలిపారు.


### కలెక్టర్ మేడం జర దేకో :

నారాయణఖేడ్ నియోజకవర్గ ఆయా ప్రభుత్వ శాఖల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై స్పందించి వాటిని రూపుమాపాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. అడ్డు అదుపు లేని లంచావతారం బాగోతాలను భరించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైసలు ఇస్తే తప్ప ఫైల్ కదలని పరిస్థితి ఆయా శాఖల్లో కనిపిస్తోందని పనికి ఇంత అన్న రేటు కూడా కొన్ని శాఖల్లో ఫిక్స్ చేశారని ఆరోపిస్తున్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రాంత ప్రభుత్వ ఉద్యోగుల పాలిట లంచం ఓ కల్పవృక్షంగా మారిందని అందుకే ఇక్కడ ఉద్యోగులు ఏ పని చేసిన లంచం కావాలని పేద ప్రజలను పీడిస్తున్నారని మండిపడుతున్నారు.



### సబ్ రిజిస్ట్రేషన్లు సైతం ఇదే తంతు

స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖలో అవినీతి అక్రమలకు తావు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల స్లాట్ బుకింగ్ విధానంతో పాటు మరికొన్ని మార్పులు చేసింది. అయినా పాత పద్ధతిలో అక్రమ వసూలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. నారాయణఖేడ్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ప్రతి పనికి ఓ రేటు నిర్ణయించి క్రయ విక్రయదారులతో పాటు ఇతర ధ్రువపత్రాలుకు వెళ్లిన వారి నుంచి ఏదేచ్ఛగా దోచుకుంటున్నారనీ నారాయణఖేడ్ ప్రాంత రైతులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా ఈ లంచాలు తీసుకుంటున్న అధికారులపై ఓ కన్నేసి పేద రైతులను కాపాడాలని నారాయణఖేడ్ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



# స్కూలు పాఠాలు సాగేదెలా !

**నారాయణఖేడ్ జూన్ 24 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్, పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న కాకతీయ టెక్నో స్కూల్, విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం, స్కూల్లోనే పుస్తకాల విక్రయాలు జాతీయ రహదారి పశువుల సంతలో కొనసాగుతున్న వైనం, ఓ పక్క పశువుల సొంత..మరో పక్క 161బి జాతీయ రహదారి ఈ రెండిటి మధ్యన కొనసాగుతున్న పాఠశాల ఓ పక్క వాహనాల చప్పుళ్ళు మరోపక్క వ్యాపారుల అరుపులు రెండింటి మధ్యన విద్య సాగేదెలా, అంటున్న ప్రజలు నారాయణఖేడ్ పట్టణంలో కొనసాగుతున్న కాకతీయ టెక్నో స్కూల్ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతోంది. ప్రతి మంగళవారం పశువుల సంత, జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలతో విద్యార్థులు నాన ఇబ్బందులకు గురవుతున్నారు. 161బి జాతీయ రహదారిపై పాఠశాల కొనసాగడంతో ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని పలువురు అంటున్నారు. ఈ కాకతీయ టెక్నో స్కూల్లో సుమారు 800 పైగా విద్యార్థులు విద్యనాభ్యసిస్తున్నారు. ఈ స్కూల్లో ఇష్ట సారంగా ఫీజులు వసూలు చేస్తూన్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారు. కనీసం స్కూల్ లో ఆట స్థలం కూడా లేకపోవడం విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు ఇట్టే అర్థమవుతున్నాయి. స్కూల్లో పుస్తకాల విక్రయం యూనిఫామ్, షూస్, టై వారు చెప్పిన దుకాణంలోనే కొనాలి. బయట నోట్ బుక్ 23 రూపాయలకు లభిస్తే వీరు చెప్పిన దుకాణంలో 30 రూపాయలకు ఒక్క విద్యార్థికి 20 నోట్ బుక్స్ అవసరం, ఒక్క బుక్కు వద్ద 7 రూపాయలు 20 బుక్కుల వద్ద 140 రూపాయలు ఒక్క విద్యార్థి వద్ద దోచుకుంటున్నా యాజమాన్యం. ఈ దోపిడీని అరికట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇంత జరిగినా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు నటిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ తతంగమంతా అధికారుల కనుసందుల్లోనే జరుగుతున్న పట్టించుకునే నాథుడే కరువైయ్యారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల నారాయణఖేడ్ పట్టణంలోని కాకతీయ టెక్నో స్కూల్ ఇష్టానుసారంగా కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి కనీస సౌకర్యం లేని కాకతీయ టెక్నో స్కూల్ పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## బోనాల ఉత్సవాన్ని విజయవంతం చేయాలి

- పట్టణ అధ్యక్షులు మాణిక్ ప్రభు
- మహిళా విభాగం నాయకురాలు విజయలక్ష్మి



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 24 ( సిరి న్యూస్) :** నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సంగారెడ్డి పట్టణంలోని హస్తా బల్ రేణుక ఎల్లమ్మ దేవాలయం ఆవరణలో ఆషాడ మాసం పురస్కరించుకొని సన్నహాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ కమిటీ అధ్యక్షులు లకుడారం మాణిక్ ప్రభు మాట్లాడుతూ.. ఆషాడ మాసం సందర్భంగా ప్రతి సంవత్సరం బోనాల పండుగ ఘనంగా జరుపుకుంటామని, వచ్చే నెల రెండవ మంగళవారం 8వ తేదీన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల జాతర ఏర్పాటు చేయాలని నిర్ణయించామని అన్నారు. ప్రతి ఒక్క నాయి బోనాల ఉత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మహిళా విభాగం నాయకురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ.. రాబోయే ఆషాడ మాసం బోనాల పండుగకు నాయి బ్రాహ్మణ సేవా సంఘం మహిళ విభాగం నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా మహిళల అందరికీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్, ఉపాధ్యక్షుడు రాంజోల్ ప్రభు, కార్యదర్శి మురహరి, సలహాదారుడు గోపాల్, యూత్ గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు, యూత్ ప్రెసిడెంట్ చరణ్, ప్రధాన కార్యదర్శి రాము, ఉపాధ్యక్షులు అనిల్, మహిళా విభాగం సభ్యులు నాగమణి, పార్వతమ్మ, కవిత, కావ్య తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి



- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 24 (సిరి న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. మంగళవారం కలెక్టరేట్లో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనంహోత్సవం, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ఎరువుల లభ్యత, ఆయిల్ ఫామ్ పంటల సాగు పెంపు, సీజనల్ వ్యాధుల నియంత్రణ తదితర అంశాలపై కలెక్టర్ జిల్లా అధికారులకు సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆయా శాఖలకు కేటాయించిన నిర్దిష్ట లక్ష్యాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. మన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటడం కాదు నాటిన మొక్కలు సంరక్షణ కోసం నిర్దిష్ట ప్రణాళికతో ఆయా శాఖల అధికారులు సిబ్బంది ముందుకు వెళ్లాలన్నారు. మన మహోత్సవం కార్యక్రమంలో దాటిన ప్రతి మొక్కకు జియో టాకింగ్ కార్యక్రమం చేపట్టాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని అధికారుల కోసం సూచించారు. ఇండ్ల నిర్మాణం ప్రారంభించిన లబ్ధిదారులకు వారి ఇంటి నిర్మాణం స్థాయిని అనుసరించి పెట్టవెంటనే బిల్లులు మంజూర ఎలా గృహ నిర్మాణ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రతి మున్సిపాలిటీలో నూతనంగా మరో 500 మంది నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే లబ్ధిదారుల సహకారంతో పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత వానకాలం సీజన్లో జిల్లాలో రైతులకు ఎక్కడ ఎరువుల కొరత రాకుండా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు రైతులకు అవసరాలకు అనుగుణంగా ఎరువులు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని డీలర్ల వద్ద ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల వద్ద డీసీఎంఎస్ ఎరువుల విక్రయ కేంద్రాలలో ఎరువుల నిల్వలు ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులు నిరంతరం ఎరువుల సరఫరా పై నిగ ఉంచడంతోపాటు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ఎరువులు పక్కదారి పట్టకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఆయిల్ ఫాం పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించడంతోపాటు ఆయిల్ ఫామ్ సాగు పెంపు కోసం చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం సీజన్లో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టాలని ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే ను సమర్ధవంతంగా అమలు చేయాలని క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అందుబాటులో ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ఏరియా ఆసుపత్రులలో జిల్లా ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో భూభారతి కార్యక్రమంలో భాగంగా గ్రామాలలోని నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో 13,888 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ దరఖాస్తులను ఆన్లైన్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, నూతన రెవెన్యూ చట్టం భూభారతి ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి న్యాయమైన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు ప్రతి దరఖాస్తు పూర్తి వివరాలతో ఫైళ్లను సిద్ధం చేయాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్, జిల్లా అటవీ శాఖ అధికారి శ్రీధర్, పిడి డిఆర్డిఏ జ్యోతి, పిడి హౌసింగ్ చలపతిరావు, శాఖల అధికారులు, ఇబ్బంది ఉన్నారు.

# రైతు నేస్తం రైతు భరోసా

- **రైతు సంక్షేమం పట్ల కట్టుబాటుతో కాంగ్రెస్ ప్రభుత్వం**
- **రాష్ట్రవ్యాప్తంగా 9 రోజులలో 9000 కోట్ల నిధుల జమ**
- **గుమ్మడిదలలో రైతు భరోసా సంబురాలు**



**గుమ్మడిదల రూరల్ జూన్ 24 (సిరి న్యూస్) :** గుమ్మడిదల మండల కేంద్రంలో రైతు భరోసా నిధుల పంపిణీ సందర్భంగా రైతు భరోసా సంబరాలు ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగ్ రావు ఆధ్వర్యంలో బాణసంచ కాలుస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు తినిపించుకున్నారు .ఈ కార్యక్రమానికి పటాన్చెరువు ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి మండల నాయకులు రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కేవలం 9 రోజుల వ్యవధిలో 9000 కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడం దేశవ్యాప్తంగా గర్వించదగిన విషయం అని పేర్కొన్నారు. గుమ్మడిదల మండలంలో సుమారు 90 శాతం మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందారని తెలిపారు మిగిలిన వారికీ కూడా త్వరలోనే లబ్ధి పొందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. గతంలో కూడా ఒక్క విడతలోనే రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని గుర్తు చేశారు. రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు

అనంతరం రైతు వేదికలో గత ప్రభుత్వం రైతులపై చిన్నచూపు చూసిందని ప్రస్తుతం తమ హయాంలో రైతులకు పెద్దపీట వేస్తూ అంచలంచలుగా అభివృద్ధి చేస్తూ ముందుకు వెళ్తున్నామని రైతులతో ముఖ్యమంత్రి నిర్వహిస్తున్న వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొని ముఖ్యమంత్రి ఇచ్చిన సలహాలు సూచనలు వీక్షించారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ వైస్ ఎంపీపీ మద్ది వీరారెడ్డి బొంతపల్లి ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి దోమడుగు తాజా మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బిక్షపతి మైనార్టీ సెల్ అధ్యక్షుడు అజార్ మండల ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ గౌడ్ మాజీ రైతు సంఘం అధ్యక్షుడు మోహన్ రెడ్డి రైతు సహకార సంఘం అధ్యక్షుడు నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి మండల సీనియర్ నాయకులు తులసీదాస్ పడమటి లక్ష్మారెడ్డి మైపాల్ రెడ్డి బిక్షపతి రెడ్డి కావలి శంకర్ యాదవ్ సురభి కుమార్ గౌడ్ సరెడ్డి గారి జైపాల్ రెడ్డి ఇప్ప వినోద్ మండల కాంగ్రెస్ నాయకులు సర్పంచులు పిఎసిఎస్ ఎన్ విష్ణువర్ధన్ రెడ్డి పటాన్చెరు ఏడిఏ ఎన్ మనోహర ఏఓ డి శ్రీనివాసరావు పటాన్చెరు అమీనపూర్ ఏఓ లు శివకుమార్ ప్రసాద్ ఏఇవోలు నిఖిత ప్రణవి మహేష్ లావణ్య రోజా సాయి పాల్గొన్నారు.

# ఏడుగురి పాత దొంగల అరెస్టు



**పటాన్ చెరువు, 24 (సిరి న్యూస్) :** ఏడుగురు పాత నేరస్థుల ను పటాన్ చెరువు పోలీసులు మంగళ వారం నాడు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. స్థానిక డిఎస్పి ప్రభాకర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పటాన్ చెరు పి.యస్ పరిధిలో ఇస్నాపూర్, ముత్తంగి, ఇంద్రకరణ్ తో పాటు కుకట్ పల్లి హౌసింగ్ బోర్డ్, బీదర్ జిల్లాలలో పలు ఇండ్లల్లో దొంగతనాలు బైక్ దొంగతనాలు చేసిన పాత నేరస్తులు తప్పించుకొని తిరుతుగుతూ పలు దొంగతనాలు చేస్తున్న నేరస్తులను డిటెక్టివ్ ఇన్స పెక్టర్ బి. రాజు, క్రైమ్ సిబ్బంది, సిసిఎస్ సిబ్బంది కలిసి నవాపాన్ చౌరస్తాలో పటాన్ చెరు ఏరియాలో వాహనాల తనిఖీ చేస్తుండగా, ఒక బైక్ పై ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని ఆపే ప్రయత్నం చేస్తే వారు ఆపకుండా తప్పించుకొని పారి పోవుటకు ప్రయత్నించగా వారిని అదుపు లోకి తీసుకొని సిసిఎస్, పటాన్ చేరు క్రైమ్ సిబ్బంది విచారణ చేయగా పలు దొంగతనాలు చేసినట్లు తెలింది. వడ్డే శివకుమార్, కన్నడ మహేందర్ రెడ్డి, జోగోల్ల గణేష్, అనిల్ సింగ్, ఆలకుంట నరేష్, వడ్ల బ్రహ్మయ్య, గోపనపల్లి నరసింహులు, లను అదుపులో కి తీసుకున్నట్లు తెలిపారు. మైపాల్ రెడ్డి అనే వ్యక్తి పరారీ లో ఉన్నట్టు తెలిపారు. వీరి వద్ద నుంచి ఒక సాయంత్రం టీవీ ఒక సాంసంగ్ టీవీ ఒక్క 15 బండ్లు వెహికల్స్ కిలో వెండి ఆభరణాలు మొత్తం 20 చేసే సామాగ్రి స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి తెలిపారు. నేరస్తులు అందరూ కంది జైలులో ఉన్న సమయములో పరిచయాలు ఏర్పర్చుకొని, జైలు నుండి విడుదల అయిన తరువాత ఇస్నాపూర్, చిట్కుల్, గ్రామాలలో నివాసము ఉంటూ ఎలాంటి పనులు చేయకుండా చెడు. వ్యసనాలకు అలవాటు పడి సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశముతో మద్యం తాగిన తరువాత పగటి సమయాలలో వైన్స్ దుకాణాల వద్ద పార్క్ చేసిన బైక్ లను దొంగతనాలు చేస్తూ వాటిని అమ్ముకొని జల్సాలు చేసేవారన్నారు. రాత్రి సమయాలలో తాళం వేసిన ఇండ్లను టార్గెట్చేసుకొని వాటిని హోస్ బ్రేకింగ్ చేస్తూ అట్టి ఇంట్లో ఉన్న బంగారు, వెండి ఆదరణాలతో పాటు నగదును దొంగతనము చేసేవారు. మరియు బీదర్ ఏరియాలో, కూకటపల్లి హౌసింగ్ బోర్డ్ ఏరియాలో దొంగతనము చేసుకొని వచ్చి అనిల్ సింగ్, అలకుంట నరేశ్ లకు బైకులను తక్కువ దరకు అమ్మగా... వారు వేరే వ్యక్తులకు అమ్ముకొని జల్సాలు చేసేవారన్నారు. ఇంద్రకరణ్ లో దొంగతనము చేసిన వెండి వస్తువులను వడ్ల బ్రహ్మం వద్ద దాచే వారన్నారు. నేరస్థుల వద్ద నుండి 15 బైక్ లను కిలో వెండి ఆభరణాలను మరియు కొంత నగదు స్వాధీనము చేసుకొన్నాట్లు తెలిపారు. వీటి మొత్తం విలువ సుమారు రూపాయలు ఇరవై లక్షల వరకు ఉంటుందన్నారు.. సొత్తు రికవరీ చేసుకున్న అనంతరము నేరస్తులను రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. వీరిలో ఏ వన్ వడ్డే శివకుమార్ పైన 57 కేసులు, ఎ టూ మహేందర్ రెడ్డి పై 25 కేసులు కలవు. ఏ 3 గణేశ్ మీద 02 కేసులు, ఏ 4 అనిల్ సింగ్ పై 04 కేసులు, ఏ 6 బ్రహ్మం మీద 4 కేసు లు, ఏ 7 నర్సిములు మీద 02 కేసులు ఉన్నట్లు డీఎస్పీ ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరువు సర్కిల్ ఇన్స్పెక్టర్ వినాయక రెడ్డి, సంగారెడ్డి సిసిఎస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ బి రాజు, సిసిఎస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ 2 రామానాయుడు ఎస్సైలు శ్రీకాంత్, ఆసిఫ్ అలీ,ఏ ఎస్ ఐ లు రాజు, బాలరాజు, సిబ్బంది సురేష్ రెడ్డి, అంజయ్య మోహన్, ప్రశాంత్, సతీష్ పాల్గొన్నారు.

# ఆకస్మికంగా కంది తహసీల్దార్ కార్యాలయం తనిఖీ

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 24 (సిరి న్యూస్) :** అక్రమ మట్టి తవ్వకలపై వస్తున్నా పిర్యాదులో భాగంగా మంగళవారం కంది తహసీల్దార్ కార్యాలయంను ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసారు. అలాగే అక్రమ మట్టి రవాణా చెసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలియజేసారు. భూ భారతి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కారం చేయాలి అని తెలిపారు. అలాగే కార్యాలయంలో ప్రతి ఒక్క విభాగం క్షుణంగా తనిఖీ చేసి కార్యాలయం కు వచ్చే ప్రతి ఒక్కరికి జవాబు దారి విధంగా ఉండాలి అని ఉద్యోగలను హేచ్చరించారు. అలాగే భూమి సమస్య లు గాని విద్యార్థుల కులం ఆదాయ సర్టిఫికెట్ జారిలో అలసత్వం వహించరాదు అని నాయబ్ తహసీల్దార్ కిరణ్ కూమర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్ డి ఓ వెంట తహసీల్దార్ రవికుమార్, గిర్ధవర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.